
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 26 నవంబరు 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 274



7

తాడేపల్లి ప్యాలెస్ 'సంకల్పం'తోనే

## 1100 కోట్లు స్వాహా

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్



8

## అవినాష్‌ను శిక్షించే దమ్ము జగన్‌కు ఉందా?

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు



9

కొట్టేసిన భూముల

## చట్టబద్ధత కోసమే భూసర్వే

తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

మిస్టర్ డిఎస్పీ...

# నువ్వేమైనా డిక్టేటర్‌వా?



- రాబోయేరోజుల్లో నీకు నిద్రలోనూ కలవరింతలే!
- బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తారా?
- తప్పుడు కేసులే మీకు ఉరితాళ్లు అవుతాయి జాగ్రత్త
- జెసి ప్రభాకర్ రెడ్డి, తాడిపత్రి కౌన్సిలర్లకు హేండ్సాఫ్
- తాడిపత్రి కౌన్సిలర్లతో చంద్రబాబునాయుడు భేటీ
- అన్నివిధాలా అండగా నిలుస్తానని అధినేత భరోసా

4


వాడు డిఎస్పీ కాదు... **నరరూప రాక్షసుడు**

- ప్రైవేటు పార్టులపై బూటుకాళ్లతో తన్నాడు!
- నామినేషన్ పత్రాలు జాకెట్‌లో దాచుకొని వెళ్లా
- జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 58, మాపై పదేసి కేసులు
- చంద్రబాబు ఎదుట టిడిపి కౌన్సిలర్ల ఆవేదన



వివరాలు 5 లో..

# మహాపురుషుడి మైలురాళ్లు



## సంపూర్ణ రామాయణం

1958 తమిళ భాషలో
"సంపూర్ణ రామాయణం"
చిత్రంలో మొదటిసారి
పూర్తి నిడివి గల రాముని
పాత్రలో నటించారు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## ఎన్టీఆర్ వైద్య సేవ

కోటి 30 లక్షల మంది
నిరుపేదలకు ఒక్కొక్కరికి
రూ.5 లక్షల వరకు ఉచిత
వైద్య సేవలు అందించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


పసిడిపంటలు పండించే
అన్నదాతకు సహేతుకమైన
సంతృప్తిని కలిగించడం
ప్రభుత్వాల బాధ్యత
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
138 98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
సుపరిపాలన
రాష్ట్రంలో భూములన్నింటినీ "సమగ్ర రీ సర్వే" చేయించి భూయజమానులకు శాశ్వత యాజమాన్య హక్కు కలుగజేస్తాం.
నేడు
సమగ్ర సర్వే పేరుతో జగన్ బొమ్మలతో సర్వే రాళ్లు - పేదల భూములు కబ్జా - ఒక్కరికి కూడా కొత్తగా శాశ్వత హక్కులు కల్పించలేదు.
పరిపాలన గాలికి - జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కి

# మిస్టర్ డిఎస్పీ... నువ్వేమైనా డిక్టేటర్‌వా?

- రాబోయేరోజుల్లో నీకు నిద్రలోనూ కలవరింతలే!
- బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తారా?
- తప్పుడు కేసులే ఉరితాళ్లు అవుతాయి జాగ్రత్త
- జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి కౌన్సిలర్లకు హేండ్సాఫ్
- తాడిపత్రి కౌన్సిలర్లతో చంద్రబాబునాయుడు భేటీ
- అన్నివిధాలా అండగా నిలుస్తానని భరోసా



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలో ఎంతోమంది అభాగ్యులు ప్రభుత్వపెద్దల అరాచకాలు భరించలేక దిక్కుతెలియని స్థితిలో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక బలవన్మరణాలు,రేప్‌లు పెరిగిపోయాయి. విశాఖలో ఆస్తికొట్టేశారని అన్నా,చెల్లెళ్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తంచేశారు. తాడిపత్రి మున్సిపాలిటీలో కౌన్సిలర్లు, టిడిపినేతలపై ఇటీవల తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్న నేపథ్యంలో వారంతా శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో చంద్రబాబునాయుడును కలిశారు. కౌన్సిలర్లు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధినేతకు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## తాడిపత్రి కౌన్సిలర్లకు హ్యాండ్సాఫ్!

మీ చొరవ, ధైర్యానికి హ్యాండ్సాఫ్... ప్రజాస్వామ్య పరిరక్షణకోసం మీరు చేస్తున్న పోరాటానికి చేతులెత్తి నమస్కరిస్తున్నా. మీరు నా మంచితనాన్నే చూశారు. కళంకిత అధికారులకు చట్టపరంగా శిక్ష తప్పదు. టిడిపి కౌన్సిలర్లు,నేతలపై అరాచకాలు చేస్తున్న డిఎస్పీ రేపు ప్రభుత్వం మారాక అదేవిధమైన బాధలు ఎదుర్కోక తప్పదు. ఆ డిఎస్పీ కలలో కూడా మనవారిని కలవరిచ్చే పరిస్థితివస్తుంది. ఈరోజు మీరుచేసే ఘోరాలు రేపు మీ మెడకు ఉరితాళ్లవుతాయి. ప్రజాస్వామ్యంలో ఇది మంచిపద్దతి కాదు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో నేనుఎప్పుడూ ఇటువంటిపరిస్థితులు చూడలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక దుర్మార్గులకు తగిన గుణపాఠం చెబుతా. వదిలే ప్రసక్తి లేదు. చట్టప్రకారం పనిచేస్తే సహకరిస్తాం. అధికారపార్టీనేతలకు తొత్తులుగా మారి ఇష్టప్రకారంచేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ప్రజాస్వామ్యంలో నా ఇష్టప్రకారం దౌర్జన్యం చేస్తానంటే కుదరదు. తాడిపత్రి టిడిపి, మిత్రపక్ష కౌన్సిలర్లను ముఖ్యంగా మహిళలానేతలను అభినందిస్తున్నా.అధైర్యపడొద్దు... పార్టీపరంగా అన్నివిధాలా అండగా ఉండాం, న్యాయసహాయం అందిస్తాం. కౌన్సిలర్ల పరిస్థితే ఇలా ఉంటే సామాన్య పౌరుల ప్రజల పరిస్థితి ఏమిటి? వారికి ఎవరు రక్షణ?

## బాధితులపైనే ఎదురుకేసులు పెడతారా?

తాడిపత్రిలో తమపై దాడిచేశారని ఒక టిడిపి కౌన్సిలర్ కేసుపెడితే, దానిని నమోదుచేయకపోగా ఎదురుకేసుపెట్టారు. డిఎస్పీకి ఎంత ధైర్యం ఉండాలి. నువ్వు డిక్టేటర్‌నని అనుకుంటున్నావా? రేపనే రోజు ఒకటుంది. ఆరోజున మిమ్మల్ని ఎవరూ కాపాడలేరని గుర్తుపెట్టుకో. మహిళా కౌన్సిలర్ ఇంట్లో ఉంటే 307, ఎస్సీ,ఎస్టీ,కేసులుపెడతారా? ఇదిఅధికార దుర్వినియోగానికి పరకాష్ట కాదా? కేతిరెడ్డి పెద్దారెడ్డి అనే ఎమ్మెల్యే... జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంటికెళ్లి దాడిచేస్తే ఏమాత్రం యాక్షన్ తీసుకోలేదు. ఆ డిఎస్పీని ఏమనాలో అర్థం కావడం లేదు. మరికొన్ని కేసులు కూడా నాదృష్టికి వచ్చాయి. యాడికి మండలంలో టిడిపి సర్పంచ్ భర్త రామాంజనేయులు యానిమేటర్‌గా పనిచేస్తున్నారు. ఆయనతోపాటు నాగార్జున,సింహాద్రి,రాజు అనేవారిని స్టేషన్‌కు పిలిచించి వేళ్లు విరగ్గొట్టారు. పై ముగ్గురు ప్రైవేటు కేసులువేశారు.యాడికి మండలంలో గోపాల్‌రెడ్డి అనే కాంట్రాక్టర్‌పై ప్రభోదానంద కేసు బనాయించి స్టేషన్‌కు పిలిపించి బెదిరించారు. ఆయన కూడా ప్రైవేటు కేసువేశారు.30వ వార్డుకు చెందిన దళిత నాయకుడు మల్లిఖార్జునపై ఎమ్మెల్యే కొడుకు హర్షవర్షన్‌రెడ్డి దాడిచేస్తే కేసుపెట్టకపోగా, తిరిగి ఎదురు కేసు పెట్టారు. ఆయన కూడా ప్రైవేటు కేసుపెట్టే పరిస్థితివచ్చారు.ఎల్లనూరు మండలంలో రామాంజనేయులు అనే బోయ కులస్తుడిపై ఎస్సీ,ఎస్టీ కేసులు బనాయించారు.తాడిపత్రిలో పరిమి సోమశేఖర్‌నాయుడు అనేవ్యక్తి తమకుఅనుకూలంగా కోర్టుఇచ్చిన తీర్పు అమలుచేయకపోవడంతో ధిక్కారపిటిషన్ వేశారు. ఇలాంటివి తాడిపత్రి నియోజకవర్గంలో కోకోల్లలుగా ఉన్నాయి. ఇవన్నీ చూస్తుంటేబాధ, ఆవేదన కలుగుతోంది.

## ఫ్యాక్షనిస్టు సిఎం కావడం వల్లే...!

తాడిపత్రిలో టిడిపి కౌన్సిలర్లు అందరిపైనా కేసులున్నాయి. ఒకరిద్దరిపైన లేకపోయినా వారి కుటుంబ సభ్యులపై పెట్టారు. ఒక దుర్మార్గుడు, ముఠానాయకుడు, కరుడుగట్టిన ఫ్యాక్షన్ లీడర్ సిఎం అయితే రాష్ట్రం ఏవిధంగా ఉంటుందో తాడిపత్రి మున్సిపాలిటీనే ఉదాహరణ.రాజ్యాంగం అన్నిపార్టీలవారికి, వ్యక్తులకు ఎన్నికల్లో పోటీచేసే హక్కు కల్పించింది. మున్సిపాలిటీ ఒక స్థానిక ప్రభుత్వం. స్వయం పాలన కోసం ఏర్పాటైన స్థానికసంస్థ. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఎన్నికలు ప్రహసనంగా మారిపోయాయి.మహిళలు ఒంటరిగా రాత్రివేళ నడివీధుల్లో స్వేచ్ఛగా తిరగగలిగినపుడే నిజమైన స్వాతంత్రం లభించినట్లని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పారు. తాడిపత్రి ఒక మహిళానేత ఎన్నికల్లో పోటీచేయడానికి నామినేషన్ పత్రాన్ని జాకెట్‌లో పెట్టుకొని వెళ్లాల్సినపరిస్థితి వచ్చిందంటే రాష్టంలో ఏవిధంగా అరాచకం రాజ్యమేలుతుందో అర్థం చేసుకోవచ్చు. కొన్నిచోట్ల నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు. టిడిపి గెలిచినచోట కూడా వారు గెలిచినట్లు డిక్లేర్ చేసుకున్నారు.

## అణచివేతతో పెరిగిన పట్టుదల

తాడిపత్రిలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక సమయంలో ప్రలోభాలుపెట్టారు.ఒక్కొక కౌన్సిలర్‌కు కోటి ఇస్తామన్నారు. అయినా టిడిపి వారు ఎక్కడా లొంగలేదు. గెలిచినవాళ్లంతా ధృడసంకల్పంతో ముందుకెళ్లారు. ఆడబిడ్డలని కూడా చూడకుండా మోటారు బైకిల్‌పై తొక్కిస్తామని బెదిరించారు. మున్సిపల్ కౌన్సిలర్లందరిపై కేసులు పెట్టారు. పోలీసుస్టేషన్ నుంచే పురపాలన చేసుకోవాల్సిన పరిస్థితి కల్పించారు. వైసిపి అణచివేత చర్యలవల్ల టిడిపి కౌన్సిలర్లు తగ్గకపోగా వారిలో కసి, పట్టుదల,ధృడసంకల్పం పెరిగాయి.నిన్నవార్డుల్లో పర్యటిస్తున్న అస్మిత్‌రెడ్డిపై దాడిచేసి, ఉన్మాదంగా ప్రవర్తించే పరిస్థితికి వచ్చారు. ఈ విధంగా చేస్తే భయపడిపోతారని అనుకుంటున్నారు. అయితే మావాళ్లలో భయంపోయి పట్టుదల పెరిగింది. ఇంకో 10కేసులు పెట్టినా పోరాడతామని చెబుతున్నారు. వైసిపి గూండాల ఉద్దేశం భయభ్రాంతులను చేయడం. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదురొడ్డిన నిలబడిన జెసి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లకు అభినందనలు. తాడిపత్రి కౌన్సిలర్లు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తారు. మీ లక్ష్యాన్ని చేరుకుంటారనడంలో అనుమానం లేదు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిచాక వదిలేయండి... వడ్డీతో సహా చెల్లిస్తామంటున్నారు. వైసిపినేతలు తమ అరాచకంతో టిడిపి కౌన్సిలర్లలో ప్రతీకార కాంక్షను పెంచారు. అధికార పార్టీ వేధింపులతో నిద్రలేని రాత్రులు గడిపారు. ఏదేమైనా ఇలాంటి పరిస్థితిరావడం సమాజానికి మంచిది కాదు. ఇందుకు ఈముఖ్యమంత్రి జగన్‌రెడ్డే కారణం.

## నా పర్యటనలకు అనూహ్యస్పందన

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 135 నియోజకవర్గాల్లో సమీక్షలు చేశాం. గతంలో ఎన్నోసార్లు కర్నూలు వెళ్లాం.అయితే ఇటీవల పత్తికొండ,ఆదోని, ఎమ్మిగనూరులో వచ్చిన స్పందన నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వృద్ధులు,చిన్నపిల్లలు, యువకులు సభలకు తండోపతండాలుగా తరలివచ్చారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో యువత,రైతులు,పేదలు అందరూనష్టపోయారు. ప్రజల్లో ఈ సైకో ప్రభుత్వాన్ని సాగనంపాలన్న కసి, పట్టుదల కన్పించింది.నేను కర్నూలువెళ్తే వైసిపిలో ప్రకంపనలు చెలరేగాయి.ఇంకో మూడుటూర్లకు వెళితేవారి పనిఅయిపోతుంది.సిఎం జగన్ పరదాలు కట్టుకొని పర్యటనలకు వెళ్తున్నారు.ఆయన పాలనపై ప్రజల్లో అసహ్యం నెలకొంది.ప్రజలను ఆకట్టుకోవాలంటే ప్రజాహితంగా పనిచేయాలని చంద్రబాబుపేర్కొన్నారు.

# వాడు డిఎస్పీ కాదు... నరరూప రాక్షసుడు

- ప్రైవేటు పార్టులపై బూటుకాళ్లతో తన్నాడు!
- నామినేషన్ పత్రాలు జాకెట్‌లో దాచుకొని వెళ్లా
- చంద్రబాబు ఎదుట టిడిపి కౌన్సిలర్ల ఆవేదన










(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ప్రతిపక్ష కౌన్సిలర్లు, నేతలపై తాడిపత్రి డిఎస్పీ చైతన్య చేస్తున్నఅకృత్యాలు అన్నీఇన్నీ కావు.ఒక్క మాటలో చెప్పాలంటే వాడు నరరూప రాక్షసుడు. యావత్ పోలీసుశాఖకే మాయనిమచ్చ. దళితులు,మైనారిటీలు, మహిళలని కూడా చూడకుండా టిడిపి కౌన్సిలర్లను టార్గెట్ చేసి మరీ వేధింపులకు దిగుతున్నాడు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి చెప్పుకోలేని చోట ఇష్టమొచ్చినట్లుగా బూటుకాళ్లతో తన్నాడు.మరోముగ్గురిని స్టేషన్‌కు తీసుకెళ్లి వేళ్లు విరగ్గొట్టాడు. తమనేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డిపై 58కేసులు పెట్టాడు.మాపై ఒక్కొక్కరిపై పదికిపైగా తప్పుడు కేసులు బనాయించాడు.ఏనాడు పోలీస్‌స్టేషన్ ముఖంచూడని మహిళా కౌన్సిలర్లనుకూడా ఆరాక్షసుడు వదిలిపెట్టలేదు. మమ్మల్ని ఎన్నిఇబ్బందులు పెట్టినా మేంవెనక్కి తగ్గం. మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడటమే మాలక్ష్యమంటూ తాడిపత్రి మున్సిపాలిటీకి చెందిన టిడిపికౌన్సిలర్లు అధినేత చంద్రబాబుఎదుట స్పష్టంచేశారు.తాడిపత్రిలో పోలీసుల అండతో అధికారపార్టీనేతలు చేస్తున్న అరాచకాలను వారు వివరించారు. ఎవరేమన్నారో వారి మాటల్లోనే...!

## బట్టలూడదీసి బూటుకాళ్లతో తన్నారు

**- శ్రీనివాస్, 30వవార్డు కౌన్సిలర్**

నాపేరు శ్రీనివాస్. 30వవార్డు కౌన్సిలర్ గా టిడిపి తరపున ఎన్నికయ్యాను. 31వవార్డు కౌన్సిలర్, ఎమ్మెల్యే కొడుకు హర్షవర్ధన్‌రెడ్డి నాపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. వైద్యం చేయించుకొని వారంరోజుల తర్వాత తాడిపత్రి వెళ్లాను. డిఎస్పీ సార్ పిలుస్తున్నాడని కబురుపంపితే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లా.నేను లా చదువుతున్న దళితుడ్ని. స్టేషన్లో డిఎస్పీ చైతన్య నా బట్టలూడదీసి పైకి చెప్పుకోలేని చోట్ల బూతుకాళ్లతో తన్నాడు. నేను బతికినా, చచ్చినా ఒకటేనని డిసైడయి మీడియాతో నా ఆవేదన చెప్పాను. న్యాయం కోసం ఎస్పీ దగ్గర కెళ్లినా ఫలితంలేదు. దీంతో మానవహక్కుల సంఘానికి విన్నవించా. రాష్ట్ర ఎస్సీ కమిషన్‌కు వెళ్లా. డిఎస్పీ అరాచకంపై ప్రైవేటు కేసువేశాను. రెండురోజుల తర్వాత వైసిపి రౌడీలు మా అమ్మ, చెల్లితో నన్ను చంపడానికి వచ్చారు.2018లో జరిగిన నాకు సంబంధం లేని కేసును తిరగదోడి సెక్షన్లు మార్చి 307కేసు బనాయించారు. కౌన్సిలర్ కాకముందు నాపై ఎటువంటి కేసులు లేవు. వారు చేసే అకృత్వాలను ప్రశ్నిస్తున్నానని 10 తప్పుడు కేసులు పెట్టారు. నాపై దాడిచేసి తిరిగి ఎదురు కేసులుపెట్టారు. మా ధైర్యం జెసి ప్రభాకర్‌రెడ్డి. మిమ్మల్ని (చంద్రబాబును) సిఎం చేయడమే లక్ష్యం. వైసిపినేతలు చేసే ప్రతిఒక్క అరాచకాన్ని ఎండగడతాం. డిఎస్పీ చైతన్యపై 10వరకు కేసులు ఉన్నాయి. ఆయన వేధింపులపై హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు ఫిర్యాదుచేశాం. విజయకుమార్ అనే కౌన్సిలర్‌పై కూడా దాడిచేశారు. 2020నుంచి ప్రభాకర్‌రెడ్డిపై 58 కసులు పెట్టారు. టిడిపి కౌన్సిలర్లు ఒక్కొక్కరిపై 10 కేసులుపెట్టారు. ఆయనను బెదిరిస్తే మేం బెదురుతామని అనుకుంటున్నారు. 36 మందిలో 20 మంది గెలిచాం.అందరం ఎన్నికల్లో పోరాటం చేశాం. ఇన్నోవాతో డిఎస్పీ సమక్షంలో అస్మిత్‌రెడ్డిపై దాడికి దిగారు. ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదుచేస్తున్నారు. తాడి పత్రి దౌర్జన్యాలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లాలి.

## చంద్రబాబును సిఎంగా చూడటమే లక్ష్యం

**- సరస్వతి, 9వవార్డు కౌన్సిలర్**

తాడిపత్రి మున్సిపాలిటీ జిల్లాలో మొదటిస్థానంలోనూ, రాష్ట్రం మొత్తమ్మీద రెండో స్థానంలోనూ నిలచింది. తాడిపత్రిలో జరుగుతున్న అభివద్ధి చూసి వైసిపి నేతలు ఓర్చుకోలేక దాడులకు దిగుతున్నారు. అన్న జెసి ప్రభాకర్‌రెడ్డి ఇచ్చే ధైర్యంతోనే ముందుకెళ్తున్నాం. ఇటీవల పోలీసులవేధింపులు ఎక్కువకావడంతో ప్రభాకర్‌రెడ్డి ఎక్కడికైనా టూర్ వెళతారా అని అడిగారు. మేం ఎక్కడికి పోం. చంద్రబాబునాయుడును చూడాలని ఉందని చెప్పాం. మిమ్మల్ని తిరిగి సిఎంగా చూడాలన్నదే మా కోరిక.

## కేసులు పెట్టి బెదిరించారు...లొంగలేదు!

**- జింకా వెంకటలక్ష్మి, 36వవార్డు కౌన్సిలర్**

తాడిపత్రిలో టిడిపి కౌన్సిలర్‌గా రెండోసారి గెలిచాను. నామినేషన్ వేసే సమయంలో తమను వెళ్లనీయకుంకా ఎన్నోఇబ్బందులకు గురిచేశారు. పైకి చెప్పుకోలేం.చివరకు నామినేషన్‌పత్రాలను జాకెట్‌లో పెట్టుకొని వెళ్లి నామినేషన్‌వేశాం. జెసి ప్రభాకర్‌రెడ్డి మమ్మల్ని బుల్లెట్ ప్రూఫ్‌లా కాపాడుకుంటున్నారు. 2021 వరకు మేం పోలీస్‌స్టేషన్ ముఖం చూడలేదు. యాక్టివ్‌గా పనిచేసి,పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లా వారిని అణగదొక్కాలని తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నాపై 4కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ కేసులో ఎ1 ముద్దాయిగా చేర్చారు. హత్యాయత్నం కేసుపెట్టారు. ఇద్దరు ఎస్సీలు బ్లేడ్లతో కోసుకొని వెళ్లి తప్పుడు కేసుపెట్టారు. అయినా నేను బెదరను. టిడిపి కేడర్ అంటేనే ధైర్యం, సాహసం, కోటిరూపాయల ఆఫర్ ఇచ్చారు. మీ ఆయన గుమస్తాకదా అని ప్రలోభపెట్టారు. మేం లొంగలేదు. నేను మీరుపెట్టిన పొదుపు సంఘాల్లోనుంచి వచ్చాను. ఇప్పుడున్నది ఒక ఫేక్ ప్రభుత్వం. ఫేక్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఈసారి దయఉంచి మీరు క్రమశిక్షణ, రూల్ ఆఫ్ లా అనొద్దు. మామీద దాడులు చేస్తున్నారు. ఈసారి వైసిపి వస్తే అందరం ఊళ్లొదలాని అని ప్రభాకర్‌రెడ్డి అన్న చెప్పారు. ప్రభుత్వం వచ్చాక రక్షించండి.

## ఫ్యాక్షనిస్టుకు, అడ్మినిస్ట్రేటర్‌కు ఎంతో తేడా!

**- రహీం, 4వవార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్**

నేను 4వవార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఇండిపెండెంట్‌గా గెలిచాను. తర్వాత జెసి ప్రభాకర్‌రెడ్డి సర్ నన్ను మున్సిపల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చేశారు. నేను టిడిపి మద్దతుతోనే గెలిచాను. నా స్వశక్తి ఏమీ లేదు. ఫ్యాక్షనిస్టుకు, అడ్మినిస్ట్రేటర్‌కు ఎంతో తేడా ఉంది.

## ప్రాణంపోయినా... మీ కోసం పనిచేస్తాం!

**- రేష్మ, 27వవార్డు కౌన్సిలర్**

చిన్నప్పటినుంచి నుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగా. జెసి ఆదేశాలతో నామినేషన్ వేసి గెలిచాను. గెలిచాక వైసిపి నేతలు కోటిన్నర ఇస్తామని అన్నారు. ప్రలోభలు పెట్టినా మారలేదు. ఇంటిపైకి రౌడీలను పంపించారు. బయట ప్రపంచం కూడా తెలియదు. ప్రభుత్వ ఉద్యోగి అయిన నీ భర్తను సస్పెండ్ చేస్తానని అన్నా రు. ప్రభాకర్‌రెడ్డి సర్ ఒకటే చెప్పారు. మనకు చంద్ర బాబు సార్ ఉన్నారని చెప్పారు. చంద్రబాబు సిఎం అయితేనే బతుకుతామని చెప్పారు. నాపై కేసులు పెట్టించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. మా ప్రాణాలు పోయినా ఫర్వాలేదు... మీరు సిఎం కావాలి.

## టిడిపి మద్దతు ఇచ్చానని తప్పుడు కేసుపెట్టారు!

**- అరుణ, సిపిఐ కౌన్సిలర్**

నేను సిపిఐ తరపున గెలిచాను. టిడిపికి మద్దతు ఇచ్చానని ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న తమ కుటుంబంపై కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టారు. మీరంటే అభిమానం,అస్మిత్‌రెడ్డిని ఎమ్మెల్యే చేయడం, మిమ్మల్ని సిఎం చేయడం మా లక్ష్యం.

## ప్రాణంపోయినా డబ్బుకు అమ్ముడుపోమని చెప్పాం

**- రసూల్ బీ, 25వవార్డు కౌన్సిలర్**

మా కుటుంబంలో ముగ్గురం కౌన్సిలర్లుగా గెలిచాం. మూడుకోట్లు ఇస్తామని అన్నారు. తీసుకోలేదు. మా ఊరు బాగుండాలని అన్నాం. ప్రాణంపోయినా డబ్బు తీసుకోమని చెప్పాము. మీరు సిఎం కావాలని కోరుకుంటున్నాం. ఎన్ని ఇబ్బందులు పెట్టినా వార్డుల్లో తిరుగుతాం. ప్రజలకు అందుబాటులో ఉంటున్నామనే కక్షతోనే మాపై దాడులు చేస్తున్నారు. ఈసారి మాకు అవకాశం ఇస్తే ఎలా ఉండాలో నేర్చుకుంటాం.

# వాళ్ల పనైపోయిందని వైసిపి నేతలకు అర్థమైంది!

- ముఖ్యమంత్రి జగన్ రెడ్డిది మేకపోతు గాంభీర్యం
- ప్రజలు విసిగిపోయారు... మార్పు కోరుకుంటున్నారు
- టిడిపి సభల భారీ సక్సెస్‌తో వైసిపిలో కలవరపాటు
- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జనంలోకి తీసుకెళ్లండి
- ఇన్‌చార్జిల భేటీలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి(చైతన్యరథం), నవంబర్ 25: జగన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ వైఫల్యాల కారణంగా రాజకీయంగా తాము ఫినిష్ అయ్యామని వైసిపి నేతలకు కూడా అర్థమైందని టీడీపీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌లతో ముఖాముఖి భేటీల్లో చంద్రబాబు పలు అంశాలపై తన వద్ద ఉన్న ఫీడ్‌బ్యాక్‌ను నేతలతో పంచుకున్నారు. పాలనలో వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాల కారణంగా పార్టీదారుణంగా దెబ్బతిన్నదన్న విషయం వైసిపి నేతలకు ఇప్పటికే అవగతం అయ్యిందని అన్నారు. విధ్వంసాలు, ప్రతిపక్ష పార్టీలపై అణిచివేత ధోరణికూడా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెంచాయని తెలిపారు. రాజకీయ మనుగడ కోసం సిఎంతో సహానేతలు అంతా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని...లోపల మాత్రం ఓటమి భయం వారికి నిద్రలేకుండా చేస్తోందని చంద్రబాబు చెప్పారు. అంగ, అర్థ బలం సహా ఏదీ తమ ప్రభుత్వాన్ని రక్షించలేదనే వాస్తవాన్ని చాలామంది వైసిపి నేతలు గుర్తించారన్నారు. తన జిల్లా పర్యటనలకు వస్తున్న స్పందనతో వైసిపిలో కలవరపాటు మొదలైందని అన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులను మార్చుకున్న పరిస్థితులపైనా చంద్రబాబుపార్టీ నేతలకు కారణాలు వివరించారు. అధికార పార్టీ బిసి నేతల రేపటి సమావేశం కూడా వైసిపిలో మొదలైన ఆందోళనకు నిదర్శనమని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రభుత్వంపై నెగటివ్ టాక్ ఎందుకు వస్తుందనే విషయం అధికార పార్టీ నేతలకు కూడా తెలుసని చంద్రబాబు నేతలతో వ్యాఖ్యానించారు. ప్రభుత్వం పోలీసులను పెట్టుకుని ప్రజలను సైతం అణిచివేసే ప్రయత్నం చేస్తున్నా అన్నిచోట్లా నిలదీతలే ఎదురవుతున్నాయని తెలిపారు. చివరికి పులివెందులలో కూడా జగన్‌రెడ్డికి ఎదురుగాలి మొదలైందని చెప్పారు.

**ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విస్తృత స్థాయిలో జరగాలి**

ఇప్పటివరకు 138నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో పార్టీ అధినేత ముఖాముఖి భేటీలు ముగిశాయి. గత మూడున్నరేళ్ల కాలంలో నియోజకవర్గ ఇంచార్జ్ పనితీరుపై భేటీల్లో భాగంగా సమీక్షచేశారు. ప్రజల బాధలపై డిసెంబర్ 2నుంచి పార్టీ తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా చేపట్టాలని చంద్రబాబు పార్టీనేతలకు పిలుపునిచ్చారు. అందరితో సమన్వయం చేసుకుని ఇంచార్జ్‌లు ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. తాము నిర్వహించే కార్యక్రమాలపై ప్రతి రోజూ అప్డేట్స్ సోషల్‌మీడియా అకౌంట్లలో ఉంచడం ద్వారా ప్రచారం కల్పించాలని కూడా చంద్రబాబు నేతలకు సూచించారు. క్షేత్ర స్థాయిలో జరిగే ఈ కార్యక్రమాన్ని రోజువారీ మానిటర్ చేస్తామని చంద్రబాబు తెలిపారు. బాదుడే బాదుడు నిర్వహణ మంచి ఫలితాలు ఇచ్చిందని చెప్పిన చంద్రబాబు... ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను అన్నిచోట్లా చర్చ చెయ్యాలని అన్నారు. నేతలు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో వెనుకబడితే వారేనష్టపోతారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గురువారం రాప్తాడు ఇన్‌చార్జి పరిటాల సునీత,ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌తో భేటీ అయిన చంద్రబాబు శుక్రవారం ఎస్.కోట, నరసన్నపేట,పెదన ఇంచార్జ్‌లు కోళ్ల లలితకుమారి, బగ్గు రమణ మూర్తి, కాగిత కృష్ణ ప్రసాద్‌లతో సమీక్ష నిర్వహించారు.

# చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి అధికార దుర్వినియోగం

- సర్వీసు ప్రారంభం నుంచి ఆయన వైఖరి వివాదాస్పదమే
- తప్పుడు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య డీజీపీకి లేఖ



అమరావతి, నవంబరు 25(చైతన్యరథం): చిత్తూరు ఎస్పీ రిషాంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రత్యర్థి పార్టీలను బెదిరించడం, కస్టోడియల్ టార్చర్ పెట్టడం రిషాంత్ అలవాటుగా మార్చుకున్నారని తెలియజేస్తూ శుక్రవారం ఆయన డీజీపీకి లేఖ రాశారు. ట్రాక్ రికార్డును పరిశీలిస్తే సర్వీసు ప్రారంభం నుంచి ఆయన వైఖరి వివాదాస్పదంగానే ఉన్నట్లు తెలిపారు. నర్సీపట్నంలో పనిచేసే సమయంలో యేలేటి సంతోష్ అనే టీడీపీ కార్యకర్తను పాయింట్ బ్లాంక్‌లో తుపాకీ పెట్టి కస్టోడియల్ టార్చర్ చేశారన్నారు. ఆయన టార్చర్ భరించలేక సంతోష్ పోలీస్ స్టేషన్ భవనం పైనుంచి దూకేసినట్లు వివరించారు. సంతోష్ తల్లి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయిస్తే రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

సంతోష్‌కు పరిహారం ఇవ్వాలన్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉత్తర్వులను సైతం ఎస్పీ పెడచెవిన పెట్టారని పేర్కొన్నారు. పోలీసులు న్యాయం చేయలేదని కోర్టుకెళితే, న్యాయస్థానం ఆదేశాలను సైతం పోలీసులు బేఖాతరు చేసినట్లు తెలిపారు. పోలీసులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని డిసెంబరు 5న తమ ఎదుట హాజరుకావాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశించినట్లు వివరించారు. దీంతో భయపడి గురువారం హడావిడిగా బాధితుడికి పరిహారం ఇస్తూ పోలీసు శాఖ ఉత్తర్వులిచ్చినట్లు తెలిపారు. టీడీపీ కేడర్ అణచివేతే అజెండాగా ఎస్పీ రిషాంత్ రెడ్డి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నార న్నారు. మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలతోనే ఎస్పీ టీడీపీ కేడర్ ను వేధిస్తున్నట్లు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో టీడీపీ కేడర్ పై తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఆది నుంచి పోలీసు శాఖలో వివాదాస్పదుడిగా మారిన రిషాంత్ రెడ్డి ఎస్పీ పదవికి తగడని లేఖలో పేర్కొన్నారు. రిషాంత్ రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ చిత్తూరు నుంచి బదిలీ చేసి అప్రధాన పోస్టులో నియమించాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రిశాంత్ రెడ్డితో సహా తప్పుడు పోలీసు అధికారులపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని వర్ల రామయ్య ఆ లేఖలో డీజీపీని కోరారు.

# తాడేపల్లి ప్యాలెస్ 'సంకల్పం'తోనే 1100 కోట్లు స్వాహా

- పాత్రధారులు, సూత్రధారులు కొడాలి నాని, వల్లభనేని వంశీ
- సంకల్పసిద్ధి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిలువు దోపిడీ
- వంశీ ప్రధాన అనుచరుడు ఓలుపల్లి రంగా ఆధ్వర్యంలో భారీస్కామ్.
- రూ.లక్ష పెట్టుబడితో రూ.1100 కోట్ల ప్రజల సొమ్ము హాంఫట్
- నానీ, వంశీ బినామీలపేర్లతో హైదరాబాద్, బెంగుళూరులో భూకొనుగోళ్లు
- విజయవాడలో భారీ కుంభకోణం తాడేపల్లి ప్యాలెస్‌కి తెలియదా?
- పంపకాల్లో తేడాలొచ్చే కొడాలి నానిని పదవిని తొలగించారా?
- దీనిపై సజ్జల, సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ ఏం చెబుతారు?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి, నవంబరు 25 (చైతన్యరథం): అవినీతి చక్రవర్తి జగన్ రెడ్డి కుంభకోణాల పాలనలో రాష్ట్రంలో మరో నయాకుంభకోణం బయటపడిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. సంకల్ప సిద్ధి ఇకార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముసుగులో రూ.1100 కోట్ల పేదల సొమ్ము కొట్టేసిన నయాస్కామ్‌లో సూత్రధారులు, పాత్రధారులకు వైసీపీ ఎమ్మెల్యేలు కొడాలి నాని, వల్లభనేని వంశీలతో ఉన్న సంబంధ బాంధవ్యాలేమిటో తక్షణమే ప్రభుత్వం, సీఐడీ తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఆర్థిక ఉగ్రవాది జగన్ రెడ్డి ఏలుబడిలో వైసీపీ నేతల భాగస్వామ్యంతో, రాష్ట్రంలో జరిగే, అవినీతి కుంభకోణాలకు అంతేలేకుండా పోయింది. పేదల భూములు కబ్జా చేయడమేగాక, వారిని పీక్కుతింటున్న వైసీపీ నేతల అవినీతి వ్యవహారాలు కోకొల్లల్లుగా రాష్ట్రంలో నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. ఈ కోవలో వైసీపీ శాసనసభ్యుడు, పదవి, సంపాదన కోసం టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లిన మరో శాసనసభ్యుడి బాగోతం బట్టబయలైంది. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, వల్లభనేని వంశీల ప్రధాన అనుచరుడైన ఓలుపల్లి రంగా ఆధ్వర్యంలో విజయవాడలో సంకల్ప సిద్ధి ఇకార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే బోగస్ సంస్థను తెరిపించారు. దాని ద్వారా రూ.1100 కోట్ల పేదల సొమ్ముని బొక్కేశారు. గన్నవరం, గుడివాడ నియోజకవర్గాలలో నిత్యం ప్రజల ఛీత్కారాలు ఎదుర్కొంటున్న నానీ, వంశీలు రాబోయే ఎన్నికల్లో తమకు ఓటమి ఖాయమని గ్రహించి, అక్రమంగా ప్రజల సొమ్ముని కొల్లగొట్టి నోట్లకట్టలతో ఓట్లు కొనుగోలుచేసి, గెలుపు సొంతం చేసుకోవాలనే కుట్రలో భాగంగానే ఇంత భారీ స్కామ్‌కు తెరలేపారు. ఓలుపల్లి రంగా నేత్రత్వంలో గుత్తా వేణుగోపాలకృష్ణ, గుత్తా కిరణ్‌లు బినామీలుగా, సంకల్పసిద్ధి ఈమార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విజయవాడ, గుడివాడ, గన్నవరం కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహించింది.

## రూ.లక్ష పెట్టుబడితో రూ.1100 కోట్లు కొల్లగొట్టారు

సదరు సంస్థ కేవలం రూ.లక్ష పెయిడ్ అప్ క్యాపిటల్‌తో 17 మే, 2022న రిజిస్టర్ చేయించారు. ఆ సంస్థ రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడింది. సంస్థ నిర్వాహకులు, వారి వెనకున్న గుడివాడ నాని, వల్లభనేని వంశీలు ఎంతపెద్ద ఘరానా దొంగలో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కొడాలి నానికి అత్యంత సన్నిహితుడు, వల్లభనేని వంశీకి అంతాతానై వ్యవహరించే ఆయన ఆత్మ ఓలుపల్లి రంగా ఈ సంస్థను తెరవెనక నుంచి నడిపే కార్యక్రమం చేపట్టాడు. ఓలుపల్లి రంగా సాయంతో గుత్తా వేణుగోపాలకృష్ణ, గుత్తా కిరణ్ లను బినామీలుగా పెట్టి ఈ ఎమ్మెల్యేలు ఇద్దరు ఈ డబ్బుని దోచేశారు.

## రూ.20 వేలకు 10 నెలల్లో రూ.60 వేలని మోసం

తొలుత రూ.20 వేలు సంస్థలో పెట్టుబడిపెడితే, రోజుకి రూ.200 చొప్పున 10 నెలల్లో రూ.60 వేలు తిరిగిస్తారని సంకల్పసిద్ధి ఈకార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఏజెంట్లు ప్రజల్ని మోసగించారు. ఆ విధంగా అనేక స్కీమ్ లపేరుతో పేదల నుంచి రూ.1100 కోట్లు కొట్టేశారు. ప్రజలకు అనుమానం రాకూడదని సంకల్పసిద్ధి మార్ట్ లపేరుతో దుకాణాలు తెరిచారు. అగ్రోఫామ్స్ అని, గంధపుచెట్ల పెంపకమని, రియల్ ఎస్టేట్ వెంచర్ల నిర్వహణని మోసపూరిత మాటలు చెప్పా జనాన్ని నమ్మించారు. ఆ విధంగా వచ్చే సొమ్ముని పెట్టుబడిపెట్టిన వారికి పంచుతామని పేద ప్రజల్ని మోసగించారు. 25 సెంట్ల భూమి అమ్మితే, వెంటనే రూ.50 వేల కమీషన్ తో పాటు రోజుకి రూ.500 చొప్పున 300 రోజులు డబ్బులిస్తామని సంస్థ నిర్వాహకులు ఏజెంట్లకు ఆశచూపి వారిని బుట్టలో పడేశారు. ఈ విధంగా జగన్ రెడ్డి సోదరద్వయం ఎమ్మెల్యేలు కొడాలి నానీ, వల్లభనేని వంశీలు ఓలుపల్లి రంగా సహకారంతో రూ.1100 కోట్లు కొట్టేశారు.

## స్వాహా సొమ్ముతో హైదరాబాద్, బెంగుళూరులో భూ కొనుగోళ్లు

ఈ మధ్య గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తన నియోజకవర్గంలో కనిపించకుండా పోయాడు. ఇటీవల తాను, తన పార్టీవారితో కలిసి జూలైలో డయేరియాతో బాధపడుతున్న తెంపల్లి గ్రామవాసుల్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడు, అక్కడ వల్లభనేని వంశీ గురించి అడిగితే, తమ ఎమ్మెల్యే గత 2,3 నెలలుగా అసలు కనిపించడంలేదని ఎటువెళ్లాడో తెలియడంలేదని తెంపల్లి గ్రామస్తులు చెప్పారు. మే నెలలో సంకల్పసిద్ధి సంస్థను తెరిపించిన వంశీ, తరువాత 2, 3 నెలలు ఎక్కడా ఎందుకు కనిపించలేదు? కొత్త కంపెనీని ప్రమోట్ చేయడం, పేదల నుంచి ఎంతెంత వసూలు చేయాలి? ఎలా దోపిడీచేయాలి? అసొమ్ముని ఇతర రాష్ట్రాలకు తరలించే వ్యవహారాల్లో అప్పట్లో ఆయన బిజీగా ఉన్నాడని ఇప్పుడు అర్థమైంది. తన నియోజకవర్గంలో రోగాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా కూడా పట్టించుకో కుండా, కనీసం వారి వైపు కన్నెత్తయినా చూడకుండా, వంశీ సంకల్పసిద్ధి స్కామ్‌లో మునిగి తేలాడు. కొట్టేసిన సొమ్మతో హైదరాబాద్, బెంగుళూరు చుట్టుపక్కల నానీ, వంశీలు, వారి బినా మీ రంగా, ఇతర బినామీల పేర్లతో భూములు కొన్నారు. సంకల్పసిద్ధి సంస్థ కుంభకోణంపై తాడేపల్లి జీతగాడు, విజయవాడ పోలీస్ కమిషనర్ తక్షణమే సమాధానం చెప్పాలి. వల్లభనేని వంశీ నియోజక వర్గాన్ని వదిలేసి మరీ 3, 4 నెలలు హైదరాబాద్, బెంగుళూరులో ఎందు కున్నాడో తేల్చాలి.

## వైసీపీ ఎమ్మెల్యేల మోసం సీఐడీ చీఫ్‌కి కనిపించడంలేదా?

రాష్ట్రం కేంద్రంగా ఇంతపెద్ద దోపిడీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు చేశాక ఏపీ సీఐడీ ఏం చేస్తోంది? స్వచ్ఛందంగా ఎవరూ చెప్పకుండానే, ప్రతిపక్షనేతలపై తప్పుడు కేసులు పెట్టి, వారినోళ్లు మూయించడంలో ముందుండే సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్‌కి సంకల్పసిద్ధి బోగస్ సంస్థ కనిపించడం లేదా? అసలు సీఐడీ అనే వ్యవస్థను ఏర్పాటు చేసిందే ఇలాంటి కుంభకోణాలు వెలికితీసి, అవినీతిపరుల్ని కట్టడిచేసి, ప్రజల్నివారి బారి నుంచి కాపాడటానికే కదా సునీల్ కుమార్. కానీ నేడు మీరుచేస్తున్నది ఏమిటి? సీఐడీ విభాగం ప్రాథమిక లక్ష్యాన్ని నీరుగారుస్తూ, ఆ సంస్థను కేవలం ప్రతిపక్షనేతలు, గిట్టనివారిపై దాడులు చేయించేందుకే వినియోగించడం మీ స్వామిభక్తికి నిదర్శనం కాదా సునీల్ కుమార్? గత మూడున్నర సంవత్సరాలుగా మీరు చేసిన పనులతో ఎంతో అపప్రథ మూటగట్టుకున్న మీకు సంకల్పసిద్ధి సంస్థ రూపంలో మీ నిజాయితీని నిరూపించుకునే మంచి అవకాశం దక్కిందని తెలుసుకోండి. తక్షణమే సంకల్పసిద్ధి సంస్థ కేసు విచారణ చేపట్టి, కుంభకోణం వెనకున్న వైసీపీ దొంగల ముఠా సభ్యుల్ని పట్టుకొని సీఐడీ వ్యవస్థపై విశ్వాసం కోల్పోయిన ప్రజల్లో తిరిగి నమ్మకం కల్పించాలని కోరుతున్నాం.

## తాడేపల్లి ప్యాలెస్ 'సంకల్పం'తోనే సంకల్పసిద్ధి స్కామ్

సంకల్పసిద్ధి సంస్థ కుంభకోణం వెనుక తాడేపల్లి కొంప ప్రమేయంలేదనుకోవడం నిజంగా భ్రమే. ఇది పూర్తిగా తాడేపల్లి జీతగాడి కనుసన్నల్లో జరిగిన భారీ కుంభకోణమే. తాడేపల్లి ప్యాలెస్‌కి వాటాలు సరిగా దక్కకపోవడంతో ఆగ్రహించిన జగన్‌రెడ్డి కొడాలి నానికి ఉన్న పార్టీ జిల్లాల సమన్వయకర్త అనే ఆఖరి పదవి కూడా పీకేశాడన్న అనుమానం ప్రజలకు కలుగుతోంది.

సంకల్పసిద్ధి సంస్థ కుంభకోణంపై డీజీపీ ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని, విచారణ వివరాలు నేటికీ ఎందుకుబయటపెట్టలేదని పట్టాభిరాం ప్రశ్నించారు. సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ లో ఏమాత్రం నిజాయితీ ఉన్నాకూడా తక్షణమే సంకల్పసిద్ధి సంస్థ కుంభకోణంపై సీఐడీతో దర్యాప్తు ప్రారంభించాలి.

సంకల్పసిద్ధి కుంభకోణం గురించి గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల్లోని ప్రజల్ని అడిగితే, గుత్తా వేణుగోపాలకృష్ణ, గుత్తా కిరణ్ లు ఎవరు? నాలుగేళ్ల క్రితం వారికున్న ఆస్తులు, వారికి రంగాకు ఉన్న సంబంధం, రంగాకు కొడాలి నాని, వల్లభనేని వంశీలతో ఉన్న అనుబంధం అన్నీ బయటకొస్తాయని పట్టాభిరామ్ చెప్పారు.

## వ్యభిచార కేంద్రాలు నిర్వహిస్తున్న దేవినేని అవినాష్‌ను

# శిక్షించే ధైర్యం జగన్‌కు ఉందా?



- నాని, వంశీలను మించిపోవాలన్న అత్యాశతో దిగజారిన అవినాష్
- జగన్ రెడ్డి అండదండలతోనే రెచ్చిపోతున్న దేవినేని
- అవంతి, రాంబాబులను కట్టడిచేసుంటే ఈ పరిస్థితి వచ్చేదికాదు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు నిప్పులు

**అమరావతి, నవంబరు 25(చైతన్యరథం):** వైసీపీ నేతలు రాష్ట్రాన్ని కుంభకోణాలు, దోపిడీలకు నెలవుగా మార్చారని తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... డబ్బుకోసం ఆఖరికి ఆడబిడ్డల శరీరాలను అంగట్లో సరుకుగా మార్చే దుస్థితికి వైసీపీ నేతలు దిగజారారు.రాజకీయాలకు కేంద్ర బిందు వైన విజయవాడ నగరాన్ని వ్యభిచార కేంద్రాలు, డ్రగ్స్ సెంటర్ల అడ్డాగా మార్చారు. రాష్ట్ర పరిస్థితి, ప్రజల దుస్థితి చూస్తుంటే చెప్పలేనంత బాధగా ఉంది. అత్యాచారాలు, హత్యలు, భూకబ్జాలు, కుంభకోణాలు, లిక్కర్, ఇసుక మాఫియాల్లో మునిగితేలుతున్న వైసీపీ నేతలు, తాజాగా సెక్స్ రాకెట్లలో రాకెట్ వేగంతో దూసుకుపోతున్నారు. రాజకీయాలకు కేంద్ర బిందువుగా చెలామణీ అయిన విజయవాడ నగరాన్ని జగన్‌రెడ్డి డ్రగ్స్‌కు నిలయంగా, వ్యభిచారగృహాలకు ఆలవాలంగా మార్చాడు. గుట్కాలు తింటూ కేసీనోలు నడిపే వారు, సంస్థల ముసుగులో ప్రజల సొమ్ము కొట్టేసేవారు, వ్యభిచార కేంద్రాలు నడిపేవారు నేడు బెజవాడలో నాయకులుగా తిరుగుతున్నారు. వైసీపీలో తనను మించిన నాయకుడులేడని మిడిసిపడే దేవినేని అవినాష్, బూతుల నాని, తల్లిపాలుతాగి రొమ్ము గుద్దే వల్లభనేని వంశీలకు పోటీగా ఎదగాలన్న తాపత్రయంలో సిగ్గు, శరం లేకుండా వ్యభిచారకేంద్రాలు నిర్వహించే స్థాయికి దేవినేని అవినాష్ దిగజారాడు. అవినాష్ అనే విషపుమొక్కను ఆదిలోనే జగన్ రెడ్డి తుంచేసి ఉంటే, నేడు విజయవాడ నగరం వ్యభిచార కేంద్రాలకు నెలవుగా మారేదికాదు. విజయవాడలో వైసీపీ మహిళా నేత గురుసాయి నడుపుతున్న వ్యభిచార కేంద్రాల వెనక అవినాష్ ఉన్నాడని రాష్ట్రమంతా కోడైకూస్తోంది. నాగసాయిని కాపాడటానికి అవినాష్ ఎన్నిసార్లు విజయవాడ పటమట పోలీసులకు ఫోన్ చేశాడో చెప్పాల్సిన పనిలేదు. నాగసాయి, అవినాష్‌ల దుష్టక్రీడలో ప్రకాష్ అనే యువకుడు అన్యాయంగా బలైపోయాడు. ఆడబిడ్డల శరీరాలతో వ్యాపారం చేసే నిక్కష్టుల విషయంలో ముఖ్యమంత్రి, పోలీసులు ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించకపోతే, మరిన్ని దారుణాలు చూడాల్సిన దుస్థితి ప్రజలకు వస్తుంది. డీజీపీ అవినాష్ చొక్కా పట్టుకుని లాక్కొచ్చి సెల్లో వేస్తే, పోలీస్‌శాఖ తమకోసం పనిచేస్తుందనే నమ్మకం ప్రజలకు కలుగుతుంది. గతంలోనే అవినాష్‌ను కట్టడిచేస్తే ఆడబిడ్డల జీవితాలు నాశనమయ్యేవా?

### అవినాష్ అనేక నేరాల్లో నిందితుడు

దేవినేని అవినాష్ గతంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంపై జరిగినదాడి ఘటనలో ప్రధాననిందితుడుగా ఉన్నాడు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ఇంటిపైకి రౌడీమూకల్ని పంపి, వారింట్లోని చంటి పాపను బెదిరించింది అవినాష్, అతని అనుచరులు కాదా? ఇన్నిచేసినా అవినాష్‌ను ఈ ప్రభుత్వం ఏమీచేయలేదు. జగన్‌రెడ్డి అండదండలు పుష్కలంగా ఉన్నాయని, తనను ఎవరూ ఏమీ చేయలేరని అవినాష్ విర్రవీగుతున్నాడు. ఒక మహిళను ఉద్దేశించి ఒక గంట వచ్చి, తనకు మసాజ్ చేసివెళ్లు అని అవంతి శ్రీనివాస్ అన్నప్పుడే ముఖ్యమంత్రి అతనిపై చర్యలుతీసుకొని ఉంటే, నేడు అవినాష్ వ్యభిచార కేంద్రాలు నడిపేవాడా? అంబటి రాంబాబు సుకన్యా, సంజనా రాసలీలల బాగోతం బయటపడినప్పుడే అతన్ని కట్టడిచేసుంటే, నేడు అభంశుభం తెలియని యువతులు అవినాష్ దాష్టీకానికి బలయ్యేవారా? తాడిని తన్నేవాడుంటే, వాడితలదన్నేవాడు ఉంటాడని దేవినేని అవినాష్ గుర్తుంచుకుంటే మంచిది. క్రిమినల్స్ పార్టీలో ఉండి, నేరస్తుల మధ్యన బతుకుతున్నంత మాత్రాన తననూ ఎవరూ ఏం చేయలేరనుకుంటే దారుణంగా దెబ్బతింటాడు.

### జీవితాలు బలితీసుకునేవారికి వాసిరెడ్డి పద్మ నోటీసులివ్వదా?

ఇలాంటి దారుణాలు లెక్కకు మిక్కిలిగా జరుగుతున్నా మహిళా కమిషన్, కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మకు పట్టదా? అన్యాయానికి గురైన మహిళలు, యువతుల్ని టీడీపీ అధినేత చంద్రబాబు పరామర్శిస్తే, ఆయనకు నోటీసులిచ్చిన పద్మకు, దేవినేని అవినాష్‌కు నోటీసులిచ్చే ధైర్యముందా? రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారం జరగడానికి అవకాశముందంటూ హోం మంత్రి నిస్సిగ్గుగా మాట్లాడతారు. రైల్వేస్టేషన్‌లో అలాజరుగుతుందని చెప్పిన హోం మంత్రి, ఇప్పుడు విజయవాడలో వ్యభిచార కేంద్రం నడపడానికి మంచి అవకాశం ఉందంటుందా? మహిళలు, యువతుల్ని కాపాడాల్సిన వైసీపీ మహిళా నేతలు, మహిళా మంత్రులు క్లబ్ డ్యాన్సులు వేస్తున్నారని మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మంత్రి రజనీ అనుచరుడు సాంబయ్యను అరెస్ట్‌చేసే ధైర్యం పోలీసులకు ఉందా?

చిలకలూరిపేట అప్పాపురం గ్రామంలో సాంబయ్య అనే వైసీపీ నేత, మంత్రి విడదల రజనీ అనుచరుడు 11 ఏళ్ల బాలికను శారీరకంగా లొంగదీసుకొని హింసించాడు. బాలికను చెరబట్టిన సాంబయ్య, ఆ అమ్మాయిని తనస్నేహితులకు కూడా అప్పగించి పైశాచికానందం పొందాడు. అంతటితో ఆగకుండా గుంటూరులో తన రెండో భార్య నిర్వహిస్తున్న మసాజ్ సెంటర్లో ఆ బాలికను ఉంచి, అక్కడా కూడా హింసించి, చిత్రవధ చేశారు. జరిగిన ఘటనపై బాలిక పోలీసులను ఆశ్రయిస్తే, కేసు పెడతావా అంటూ మంత్రి విడదల రజనీ తమ్ముడు ఆగ్రహంతో ఆ అమ్మాయిని చంపడానికి ప్రయత్నించాడు. స్థానిక సీఐ రాజశేఖర్ రెడ్డి బాలికకు జరిగిన అన్యాయం పట్టించుకోకుండా, సాంబయ్యపై కేసు పెట్టకుండా మంత్రి రజనీ అడుగులకు మడుగులొత్తాడు. మహిళా మంత్రే అన్నెంపున్నెం ఎరుగని బాలికను బలితీసుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నాం.

## లోకేష్ పాదయాత్ర ప్రకటనతో వైసీపీ నేతల్లో వణుకు

**అమరావతి, నవంబరు 25(చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రకటనతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు అన్నారు. రాష్ట్రంలోని యువతంతా లోకేష్ పాదయాత్ర కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఆయన పాదయాత్రతో టీడీపీకి 1983నాటి ప్రభంజనం రిపీటవ్వడం ఖాయంఅన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా మారిందని చెప్పారు. చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే యువతకు ఉపాధి,ఉద్యోగాలు లభిస్తాయన్నారు. జగన్‌రెడ్డి ఎన్నికుట్రలు పన్నినావచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరని శ్రీరామ్ చినబాబు ధీమా వ్యక్తం చేశారు.

తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



# వైసీపీ నేతలు కొట్టేసిన భూముల చట్టబద్ధత కోసమే భూసర్వే

- భూ హక్కుదారులు, హద్దుదారులు లేకుండా సర్వేలా?
- సర్వే తర్వాత మధ్యవర్తిత్వంకు వెళ్లాలనడం జగన్ అసమర్థతకు నిదర్శనం
- పాస్ పుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ బొమ్మ పిచ్చికి పరాకాష్ట
- బొమ్మల ముద్రణపై రైతుల పక్షాన న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం
- తెలుగుదేశంపార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



అమరావతి, నవంబరు 25(చైతన్యరథం): తాను, తన పరివారం కొట్టేసిన భూముల్ని చట్టబద్ధం చేయ డానికే జగన్‌రెడ్డి 'శాశ్వత భూ హక్కు - భూ రక్షణ' పథకానికి తెరలేపాడని తెలుగుదేశంపార్టీ రైతు విభా గం రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మండి పడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయం లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథం గా తాను అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ విశాఖ కేంద్రంగా విజయసాయిరెడ్డి, ఆయన కూతురు, అల్లు డు, బంధువులు కాజేసిన భూముల్ని వారికి కట్టబెట్ట డానికే ఈ పథకం. భూముల హక్కుదారులు, హద్దు దారులు లేకుండా నిర్వహించే సర్వేవల్ల ఎవరికి ఉప యోగమో ప్రభుత్వం చెప్పాలి. జగన్‌రెడ్డి ప్రపంచం లోనే వింతపోకడలు పోతున్నాడు.

రాష్ట్రంలోని విలు వైన, వివాదంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్ని స్వాహా చేయడానికే సర్వేలకు తెరలేపాడు. భూరక్ష పథకం రైతులకోసమని చెప్పడం పచ్చిఅబద్ధం. రూ.1200 కోట్లు ఖర్చుచేసి మరీ జగన్‌రెడ్డి చేయబోతున్న భూముల సర్వేతో ప్రజలకు ఒరిగేదేంలేదు. అంత ఖర్చుపెట్టి, రెవెన్యూశాఖ సాయంతో ఎంతో ఆర్భాటంగా ప్రభుత్వం సర్వేచేశాక, ఏవైనావివాదాలు, సమస్యలుంటే మరలా తిరిగి ఆర్బి ట్రేషన్‌కు వెళ్లాలని సర్కార్ చెప్పడం పెద్దవింత. భూవి వాదాలు, సమస్యలను ఆర్బిట్రేషన్ (మధ్యవర్తిత్వం) ద్వారా పరిష్కరించుకోవాలన్నప్పుడు, రూ.1200 కోట్ల ప్రభుత్వధనం దుర్వినియోగం చేయడం, రెవెన్యూ అధికారుల సమయాన్ని వృథాచేయడం, రైతుల్ని మరింతగా ఇబ్బందిపెట్టడం ఎందుకు? వివాదాలతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నప్పుడు జగన్‌రెడ్డి చేసే సర్వేలు ఎందుకోసం?

## కమీషన్ల కోసమే, రైతుల కోసం కాదు

ఇలా రైతులకు మేలు చేస్తున్నామని చెప్పేబదులు, అవినీతి చేయాలంటే జగన్ నేరుగానే కమీషన్లు తినే యచ్చుకదా! రెవెన్యూశాఖపై భారంవేస్తూ, ఇలాంటి నిరుపయోగమైన పథకాలు పెట్టడం ఎందుకు? ప్రజ లకు మంచిచేయడం చేతగాని జగన్మోహన్‌రెడ్డి,ఇలాం టి అసమర్థ, అసంబద్ధ వ్యవహారాలముసుగులో దోపి డీకే ప్రాధాన్యతనిస్తున్నాడు. వ్యాపార వివాదాలు, సం స్థలకు సంబంధించిన సమస్యలే ఆర్బిట్రేషన్ పరిధిలో ఉంటాయి. జగన్ దిక్కుమాలిన పథకంతో ఇకపై రైతు లకు సంబంధించిన భూ సమస్యలు, వివాదాలు ఆర్బి ట్రేషన్ పరిధిలోకి వెళితే,దానివల్ల అన్నదాతలకు మేలు జరక్కపోగా మరింతగా నష్టపోతారనే విషయం ప్రభుత్వానికి తెలియదా?

## భూ హక్కు, హద్దుదారులు లేకుండా సర్వేలా?

మెడమీద తలకాయఉన్నఎవరైనా,గ్రామాల్లో ఉండే రైతులువారికి సంబంధించిన భూహద్దులు, సమస్యల ను చాలాస్పష్టంగా చెప్పగలరు. వాస్తవంగా అయితే భూహక్కు, హద్దుదారులు చెప్పిన వివరాల ప్రకారం, గ్రామాల్లో ఉండే రెవెన్యూ అధికారులు సర్వేయర్ల సాయంతో సర్వే నిర్వహిస్తారు. నలుగురి సమక్షంలో, హద్దుదారుల పర్యవేక్షణలో భూములు కొలిచి, వాటి విస్తీర్ణం నిర్ణయిస్తే ఎవరికీ ఎలాంటి సమస్య ఉండదు. ఏవైనా సమస్యలున్నా రైతులు, అధికారులు చర్చించుకొని పరిష్కరించుకుంటారు. అలాకాకుండా భూహక్కు దారులు లేకుండా, ప్రభుత్వం ఏకపక్షంగా అధికార బలంతో సర్వేజరిపితే, దానివల్ల రైతులకు ఎలా మేలు జరుగుతుంది? ప్రశాంతమైన సమాజం లో అలజడులు సృష్టించి, దోపిడీ దారులకు మేలు చేయడానికే జగన్‌రెడ్డి భూముల సర్వేలకు తెరలేపాడు.

## జగన్‌రెడ్డి ఫోటోల పిచ్చిని న్యాయస్థానాలను ఆశ్రయించి కట్టడిచేస్తాం

జగన్‌రెడ్డి బొమ్మలున్న హద్దురాళ్లపై మూత్ర విస ర్జన చేయడం వైసీపీ వారికి ఆనందమా? జగన్ రెడ్డికి ఉన్న ఫోటోలు, రంగులపిచ్చి కూడా రైతులకు శాపమ నే చెప్పాలి. గతంలో ఎస్సీ, ఎస్టీ సర్టిఫికెట్లపై జగన్ బొమ్మ ముద్రిస్తే, కోర్టు అక్షింతలు వేసింది. అయినా కూడా ప్రభుత్వం రైతులకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ ఎలావేస్తారు? రాష్ట్ర ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ప్రజల ఇళ్లల్లో, వారికి సంబంధించిన పత్రాలు, పట్టాదార్ పుస్తకాల్లో జగన్‌రెడ్డి బొమ్మ ఉండాలా?ఎవరి అస్తిపత్రాలపై ఎవ రిఫోటో ఉండాలనేఆలోచన జగన్‌రెడ్డిచేయడా? పొలా ల మధ్య ఉండే హద్దురాళ్లపై కూడా తనబొమ్మ ఉండా లనడం జగన్‌రెడ్డి పిచ్చికాక మరేమిటి? ఆ హద్దు రాళ్లపై పొలాల్లో ఎవరేం చేస్తారో చెప్పాల్సిన పనిలేదు. ఆఖరికి కుక్కలుకూడా వాటిపై కాళ్లెత్తుతాయి. ఇంతా తెలిసి కూడా ఆయనపార్టీ వాళ్లు కావాలనే జగన్‌రెడ్డి బొమ్మలపై కుక్కలతో మూత్ర విసర్జన చేయి స్తున్నార నుకోవాలి. జగన్‌రెడ్డి ఏడుపు గొట్టు ముఖాన్ని నిత్యం చూడటానికి ప్రజలెవరూ ఇష్టపడరు. రంగులు, బొమ్మ ల పిచ్చిని జగన్‌రెడ్డి మానుకోకుంటే, న్యాయస్థానాల ను ఆశ్రయించైనా సరే పిచ్చిచర్యలను కట్టడిచేస్తాం.

రాజ్యాంగ వ్యవస్థల ప్రకారం పాలన చేయలేని వ్యక్తి ప్రభుత్వ నిర్వహణకు అనర్హుడు. భూరక్ష, సర్వేల పేరుతో రాష్ట్రంలోని భూముల్ని తానే ఉచితంగా రైతు లకు ఇస్తున్నట్లు జగన్‌రెడ్డి ఫీలవుతున్నాడు. బ్రిటీష్ వారి హయాంలో కూడా జగన్‌రెడ్డి చెబుతున్నంత దారుణంగా భూముల సర్వేచేయలేదు. భూముల కొల తలు,హద్దులు తెలియని జగన్‌బ్యాచ్ సక్రమంగా సర్వే లు చేస్తుందా? రాష్ట్రంలోని రైతాంగ మంతా ప్రభుత్వ నిర్వహించాలనుకుంటున్న భూరక్ష,భూముల సర్వేపథ కం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తు న్నాం.భూహక్కుదార్లు, హద్దుదార్ల సమక్షంలోనే ప్రభు త్వం సర్వేనిర్వహించేలా రైతులుపట్టుబట్టి, అధికారుల తోన్యాయం జరిపించుకోవాలని మర్రెడ్డి విజ్ఞప్తిచేశారు.



### స్వామివారిని 2 కోరికలు కోరుకున్నా

# దుర్మార్గపు పాలన పోవాలి - ఏ2 ఫోన్ దొరకాలి

**తిరుమలలో దర్శనం అనంతరం అయ్యన్నపాత్రుడు**

తిరుపతి, నవంబరు 25(చైతన్యరథం): తిరుమలలో స్వామివారిని రెండు కోరికలు కోరుకున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. తిరుమలలో శుక్రవారం స్వామివారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకటి దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్ర ప్రజలని కాపాడాలని, రెండు పోయిన విజయసాయిరెడ్డి ఫోన్ దొరకాలని కోరుకున్నట్లు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాం, విశాఖ భూ దోపిడీకి సంబంధించిన ఆధారాలు ఆ సెల్ ఫోన్‌లో ఉన్నాయన్నారు. ఆధారాలు దొరికితే దోచిన సొమ్ము అంతా జప్తు అవుతాయని, తిరిగి మళ్ళీ ప్రజలకే ఆ డబ్బు వస్తుందని చెప్పారు. అందువల్లే ఆ ఫోన్ తొందరగా దొరకాలని స్వామి వారిని కోరుకున్నట్లు అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ పోరుబాట

## 5వరోజు కూడా కొనసాగిన వసతిగృహాల పరిశీలన

(చైతన్యరథం నెట్ వర్క్ - అమరావతి)

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరుసగా 5వరోజు శుక్రవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా నాయకులు హాస్టళ్లను సందర్శించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని వారు స్పష్టంచేశారు. పోరుబాట కార్యక్రమంలో ఈనెల 30వతేదీవరకు కొనసాగనుంది. టిఎన్ ఎస్ఎఫ్ నేతల దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు.

### నరసన్నపేటలో..



సంక్షేమ హాస్టళ్ల పోరుబాట కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్ ను నాయకులు సందర్శించారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష , నరసన్నపేట నియోజకవర్గ ప్రెసిడెంట్ మెండ గౌరీ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### కడపలో...



కడప జిల్లా కడప నియోజకవర్గంలోని ప్రభుత్వ బాలుర ఎస్.సీ వసతి హాస్టల్, ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను టిఎన్ఎస్ఎఫ్ నేతలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ అధ్యక్షులు గొరిగెనూరు సుధీర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, కడప నాయకులు అబ్జాల్, కడప నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్, పార్లమెంట్ కార్యదర్శి భాను ప్రకాశ్, తిరలేష్, బిల్లా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### పెనుగొండలో...



సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యాన పెనుగొండలో నిరసన చేపట్టారు. పెనుగొండ పట్టణంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర్ హాస్టల్లో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ వర్గాల విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు తాడేపల్లి వెళ్లి సిఎం నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కురుబ జగదీష పెనుగొండ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పార్థు యాదవ్ టిఎన్ఎస్ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి వినయ్, హిందూపూర్ పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి హరీష్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం ఇర్షాద్, పెనుగొండ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్, పెనుగొండ టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కంబాలపల్లి నరేష్, పెనుగొండ అసెంబ్లీ కార్యదర్శి షబ్బీర్ భాష, రాణా ప్రతాప్, రొద్దం మండలం మండలం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నరేష్ ఫయాజ్, నవాజ్ సయ్యద్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### పీలేరులో...



టిఎన్ఎస్ ఎఫ్ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో పీలేరు బిసి హాస్టళ్లను పోరుబాట బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో జోన్-4 కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట కో-ఆర్డినేటర్ రావెళ్ళ లోకేష్, పీలేరు అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్టీఆర్ నఫీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని బి.సి హాస్టల్లో సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కాలువగడ్డ మునీంద్ర,పార్లమెంట్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు షేక్ ముబారక్, ప్రేమ్ కుమార్, నియోజకవర్గ నా నాయకులు హరి, సాదిక్ ఇమ్రాన్ ఖాన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### కావలిలో...

సంక్షేమ హాస్టళ్ల పోరు బాట బృందాన్ని కావలిలో అడ్డుకోవడాన్ని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అమ్రుల్లా తీవ్రంగా ఖండించారు. కావలి పట్టణ బీసీ బాలుర హాస్టల్ వరాహాలకు, అపరిశుభ్రత కు నెలవుగా మారింది. విద్యార్థుల తో వార్డెన్ ప్రవర్తన సరిగా లేదనే ఆరోపణల నేపథ్యంలో బీసీ బాలుర హాస్టల్ ను టిఎన్ఎస్ ఎఫ్ సంక్షేమ హాస్టళ్ల పోరు బాట బృందం పర్యటించింది. సమస్యలు వెలుగులోకి రాకుండా అడ్డుకోవాలని వైసీపీ ఎమ్మెల్యే నుండి వార్డెన్ కు ఆదేశాలు అందాయి. దీంతో వార్డెన్ నేతలతో వాగ్వాదం చేస్తూ అడ్డుకున్నారు.



# సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ పోరుబాట

## అనంతపురంలో...



టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరు బాటలో భాగంగా ఐదో రోజు అనంతపురం నగరంలోని నాయక్ నగర్ ఎస్టీ హాస్టల్ని నాయకులు సందర్శించారు. విద్యార్థులతో పాటు భోజనం చేస్తూ విద్యార్థి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాలోకేష్ యాదవ్ టిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిమ్ము శివ, గడుపుటీ అనిల్ చౌదరి, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అరకులో...



సంక్షేమ హాస్టల్ల పోరు బాట కార్యక్రమంలో భాగంగా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్ (బాలురు)ను టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంటు అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఇక్కడి హాస్టల్ లో 300 మంది బాలురు ఉంటే ఒక్క బాత్ రూమ్ కూడాను లేకపోవటం బాధాకరమని అన్నారు. కాలకృత్యాలు తీర్చుకోవటానికి పొద్దునే పొదల్లోకి వెళు ్తన్నామని విద్యార్థులు వాపోయారు.

## చింతలపూడిలో...



చింతలపూడిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏలూరు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ ఆధ్వర్యంలో టిఎన్ ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు తాటి మణింద్రసింహ, జిల్లా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి మణికంఠ, చింతలపూడి పట్టణ అధ్యక్షులు పల్లె మున్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో...



టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంక్షేమ హాస్టల్ల పోరు బాట కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్, ప్రభుత్వ బాలుర ఎస్.సి హాస్టల్, ప్రభుత్వ బాలుర ఎస్.టి హాస్టల్ ను టిఎన్ఎస్ఎఫ్ నేతలు సందర్శించారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష ,వైస్ ప్రెసిడెంట్ జమ్ము సంతోష్ , శ్రీకాకుళం నియోజకవర్గ ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, నరసన్నపేట నియోజకవర్గ ప్రెసిడెంట్ మెండ గౌరీ నాయుడు , టీఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుప్పంలో...


సంక్షేమ హాస్టల్ బాట కార్యక్రమంలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని ఎస్టీ హాస్టల్ కు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిఎన్ ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు త్యాగరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభూత్వం విద్యార్థులకు హాస్టల్ లో కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. వెంటనే విద్యార్థులకు హాస్టల్ లో సౌకర్యాలు కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునెప్ప, టిఎన్ఎస్ఎఫ్ రామకుప్పం మండలం అధ్యక్షులు సుకుమార్ , నాయకులు జ్యోతి శంకర్ , పూర్ణ చంద్ర , యబినేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL NEWS

# 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలన్నీ ఇక తుక్కే

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**నాగ్‌పూర్, నవంబరు 25:** 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలన్నీ ఇక తుక్కు కిందకు వెళ్లిపోతాయని కేంద్ర రవాణాశాఖా మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. దీనికి సంబంధించి ఒక విధానాన్ని రూపొందించి రాష్ట్రాలకు పంపినట్లు తెలిపారు. 'అగ్రో విజన్ - 2022' అనే వార్షిక వ్యవసాయ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఆయన ఇక్కడ ప్రారంభించారు. 15 ఏళ్ల నాటి ప్రభుత్వ వాహనాలు బస్సులు, ట్రక్కులు, కార్లు... అన్నిటిని రద్దు చేయాలన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన ఫైల్‌పై నిన్ననే సంతకం చేసినట్లు చెప్పారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దీనిని పాటించాలన్నారు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో 2, 3 తుక్కు వాహనాల కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. పాత టైర్ల వంటి తుక్కు వాహనాల భాగాలను రోడ్ల నిర్మాణంలో వినియోగిస్తామని చెప్పారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్‌కు చెందిన రెండు ప్లాంట్లు కూడా ఉత్పత్తిని ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో ఒక ప్లాంట్ వరిగడ్డిని ఉపయోగించి రోజుకు లక్ష లీటర్ల ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తుందని, మరొకటి రోజుకు 150 టన్నుల బయో-బిటుమెన్‌ను తయారు చేస్తుందని వివరించారు. దీనితో అధికంగా వరి పండించే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో భారీ మార్పు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణంలో బయో-బిటుమెన్ ఉపయోగిస్తారు. కాగా, ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# ఢిల్లీ మద్యం స్కామ్‌లో సీబీఐ 10వేల పేజీల చార్జిషీట్

ఢిల్లీ, నవంబరు 25: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సీబీఐ అధికారులు 10వేల పేజీలతో తొలి చార్జ్ షీట్ దాఖలు చేశారు. మొదటి అరెస్ట్ జరిగినప్పటి నుంచి 60రోజుల్లోపు చార్జ్‌షీట్ దాఖలు చేయాలి. ఆ గడువు చివరి రోజు శుక్రవారం ట్రయల్ కోర్టు ముందు సీబీఐ చార్జ్ షీట్ దాఖలు చేసింది. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కుల్‌దీప్ సింగ్, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నరేంద్ర సింగ్ పేర్లను కూడా చార్జ్ షీటులో పేర్కొంది. చార్జ్ షీట్‌లో ఏ1-కుల్‌దీప్ సింగ్, ఏ2-నరేంద్ర సింగ్, ఏ3-విజయ్ నాయర్, ఏ4-అభిషేక్ బోయినపల్లి పేర్లను చేర్చింది. కేసు దర్యాప్తు ఆధారంగా రానున్న రోజుల్లో మరికొన్ని చార్జ్ షీట్లు దాఖలు చేసే అవకాశం ఉంది. ఈ కేసుకు సంబంధించి రెండు రోజుల్లో ఈడీ కూడా చార్జ్ షీట్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది.

మొత్తం ఏడుగురిపై చార్జ్ షీట్ దాఖలు చేసింది. అయితే, ఇందులో అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్లను మాత్రమే అరెస్ట్ చేసినట్లు చూపించింది. మిగతా ఐదుగురిని అరెస్ట్ చేయలేదని పేర్కొంది. వారిలో సమీర్ మహేంద్రు, రామచంద్ర పిళ్లై, ముత్తా గౌతమ్ పేర్లు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం అరెస్ట్ అయిన ఇద్దరికీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా, ఈ స్కామ్ లో మొదటి నుంచి మారుమ్రోగిన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పేరు లేదు.

# అమితాబ్ బచ్చన్ హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ

## పేరు, స్వరం, ఫొటోలను వినియోగించకూడదని ఆదేశాలు



న్యూఢిల్లీ, నవంబరు 25: ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ కల్పించింది. అనుమతిలేకుండా ఆయన పేరును, స్వరాన్ని, ఫొటోలను ఎవరూ వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తన హక్కులను కాపాడాలంటూ అమితాబ్ శుక్రవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరును, స్వరాన్ని, ఫొటోలను తన అనుమతి లేకుండా కౌన్ బనేగా కరోడ్ పతి పేరుతో నకిలీ లాటరీ స్కామ్, మరే ఇతర సంస్థ, వ్యక్తులు వాడుకోకుండా నిరోధించాలని, తన ప్రచార హక్కులను కాపాడాలని అమితాబ్ తన పిటిషన్ లో కోరారు. దీన్ని విచారించిన జస్టిస్ నవీన్ చావ్లా అమితాబ్ వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. అమితాబ్ అనుమతి లేదా ధ్రువీకరణ లేకుండా ఆయనకున్న సెలబ్రిటీ హోదాను వినియోగించుకోవడాన్ని జస్టిస్ చావ్లా పరిగణనలోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి ప్రాథమిక ఆధారాలున్నాయని పేర్కొన్నారు. అమితాబ్ తరఫున ప్రముఖ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. కేబీసీ లాటరీ లక్కీ డ్రా, కేబీసీ లాటరీ రిజిస్ట్రేషన్, అమితాబచ్చన్ వీడియో కాల్ తదితర రూపంలో ప్రచారం కోసం వినియోగిస్తున్న ఆధారాలను కోర్టుకు సమర్పించారు.

# కొచ్చి విమానాశ్రయంలో రూ.2 కోట్లకుపైగా విలువైన బంగారం స్వాధీనం

కొచ్చి, నవంబరు 25: కేరళలోని కొచ్చి విమానాశ్రయంలో గురువారం అక్రమంగా తరలిస్తున్న రూ.2 కోట్లకు పైగా విలువైన బంగారాన్ని, ఫోన్‌లను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.

దుబాయ్ నుంచి వచ్చిన ఒక పురుషుడు, ఇద్దరు మహిళలను అరెస్టు చేశారు. వారి తీరు అనుమానాస్పదంగా కనిపించడంతో ఎయిర్‌పోర్టులోని కస్టమ్స్ అధికారులు వారిని ఆపి తనిఖీ చేశారు. వారి నుంచి రూ.2 కోట్లకు పైగా విలువైన బంగారు ఆభరణాలు, ఖరీదైన ఐఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్నవి నకిలీ పాస్‌పోర్టులు అని కూడా గుర్తించారు. అనంతరం నిందితులు ముగ్గురిని అధికారులు స్థానిక పోలీసులకు అప్పగించారు.








# అమెరికాలో భారతీయులు నిబంధనలు పాటించాల్సిందే!

- మనకు ప్రత్యేకంగా ఏమీలేవు... అందరి మాదిరిగానే మనకూ!
- శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ డాక్టర్ టీవీ నాగేంద్ర ప్రసాద్

కాలిఫోర్నియా: అమెరికాలోని ప్రవాస భారతీయులు, అగ్రరాజ్యానికి రావాలని రావాలని భావించేవారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ డాక్టర్ టీవీ నాగేంద్ర ప్రసాద్ స్పందించారు. కాలిఫోర్నియాలోని లాస్ ఆల్టోస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ టీవీ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ...వీసా జారీలో ఇతర దేశాలకు మాదిరిగానే భారతీయ పౌరులకు కూడా నియమ,నిబంధనలు వర్తిస్తాయని, ఇందుకు ప్రత్యేకమైనవి ఏవీ లేవని స్పష్టంచేశారు. భారతీయ పౌరుడైనా లేదా మరే విదేశీ పౌరుడైనా వాటిని అనుసరించాల్సిందేనని అన్నారు. అర్హత ఉన్నవారు ఓసిఐ తీసుకోవాలని సూచించారు. ఇతర సేవల కోసం ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్‌లు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబరు 21 వరకు కాన్సులేట్ ద్వారా మొత్తం 1,70,813 సేవలు అందించామని తెలిపారు. ఇందులో పాస్ పోర్టులు 38,355, ఓసీఐ 90,470, వీసా 13,027, రినన్సియేషన్ 18,413, మిసిలేనియస్ 10,548 ఉన్నాయని తెలిపారు. వివిధ కమ్యూనిటీ సంస్థలు, సీఈవోలు, పెట్టుబడిదారులు, విద్యార్థులు, స్టార్టప్ కమ్యూనిటీ, సాంస్కృతిక సంస్థలకు సంబంధించిన పలు సమస్యలపై ఆయన అనేక విషయాలను వెల్లడించారు. అమృత్ మహోత్సవాల కాలంలో మీడియాపాత్ర అనే అంశంపైనా ఆయన ప్రసంగించారు. అదేవిధంగా మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. భారతదేశానికి అమెరికానుంచి అందుతున్న సహకారం, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులు వంటి అంశాలపైనా ఆయన వివరించారు. ఇటీవల కాలంలో భారత రక్షణ మంత్రి, ఆర్థిక మంత్రి, వాణిజ్యం, పరిశ్రమల మంత్రి, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి, జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మంత్రులు అమెరికాలో నిర్వహించిన పర్యటనలను కూడా ఆయన ప్రస్తావించారు. కమ్యూనిటీ యోగా, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, హెూలీ, సంక్రాంతి, పొంగల్, దుర్గాపూజ, బైశాఖి మొదలైన పండుగలను జరుపుకొన్న సందర్భాలను గుర్తుచేశారు. కరోనా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో పిసిఆర్ పరీక్షలను రద్దు చేసినట్లు నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి కాన్సుల్ డాక్టర్ అకున్ సభర్వాల్, కాన్సులేట్ సిబ్బంది హాజరయ్యారు.

# అంతర్జాతీయ ఆంధ్రుల పరువుతీసిన జగన్‌రెడ్డి

- అమెరికాలో కూడా "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"
- ప్రవాసాంధ్రుల సమావేశంలో శ్రీనివాసరెడ్డి



వాషింగ్టన్: రాక్షసులకు,రాబంధులకు ప్రతిరూపం జగన్‌రెడ్డి అని రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. వాషింగ్టన్ డీసీలో తానా పూర్వాధ్యక్షులు సతీష్ వేమన అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ప్రవాసాంధ్ర ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లడుతూ... "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమాన్ని అమెరికాలో కూడా చేపట్టాలని పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. జగన్ బకాసురుడు రూపంలో భూదోపిడీకి తెరతీశారు. జగన్‌రెడ్డి పాలన చూసి విదేశాల్లో నవ్వుకుంటున్నారు. తెలుగువారంటే దేశంలోనే కాదు అమెరికాలో కూడా ఒకప్పుడు గౌరవం ఉండేది. జగన్ పాలన వలన భవిష్యత్ అగమ్యగోచరంగా మారి ప్రపంచవ్యాప్తంగా పరువుపోయింది. ఇది ఖర్మ కాక మరేమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆస్తులు దోచుకున్నారు. ఇక రేపటి నుంచి ప్రైవేటు ఆస్తులను దోచుకుంటారని అన్నారు. ప్రవాసాంధ్రులు అప్రమత్తం కాకపోతే వారికి సంబంధించిన ఆస్తులు రాష్ట్రంలో ఇక ఏమీ మిగలవన్నారు. అవినీతి, అసమర్థతతో ఆస్తులను తెగనమ్మేవాడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి ఖర్మేనని అన్నారు.

### జనం బారికేడ్లు దూకి పారిపోతున్నారు: మన్నవ

గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి సభలకు బలవంతంగా తీసుకువచ్చిన ప్రజలు ఊకదంపుడు ఉపన్యాసాలు వినలేక ఇదేం ఖర్మ అంటూ బారికేడ్లు దూకి పారిపోతున్నారని ఎద్దేవాచేశారు. రాబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్ కు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించినవి.

ఈ పరిస్థితుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం మినహా మరోదారి లేదు. జగన్ రెడ్డి అధికారంలో కొనసాగినంత కాలం రాష్ట్రం బాగుపడే అవకాశం కనిపించడం లేదు. జగన్ రెడ్డి తన కల్తీ మద్యం వ్యాపారాన్ని ఏపీ నుంచి ఢిల్లీకి విస్తరింపజేశారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కుటుంబ సమేతంగా ఇరుక్కుని తెలుగువారి పరువు తీయడం రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని అన్నారు.

### చేతగాని పాలనతో ప్రజల అవస్థలు: సతీష్ వేమన

తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ.. ప్రజలు తమకు తాత్కాలికంగా వచ్చే లబ్ధి గురించి ఆలోచించడం కంటే తమ బిడ్డల దీర్ఘకాలిక భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ప్రజలు నమ్మి అధికారం ఇస్తే.. చేతగాక పాలనతో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని ప్రజలు విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాను మాగులూరి, కిషోర్ కంచర్ల, యాష్ బొద్దులూరి, రమేష్ అవిరినేని, నాగ్ నెల్లూరి, సిద్ధార్థ బోయపాటి, నాగశంకర్ దేవినేని, రాజశేఖర్ బోయపాటి, ఇరువూరి జనార్థన్, శివప్రసాద్ వాగల్లు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు వారాంతపు సెలవుల మాట మరిచారా?

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



పూతలపట్టు, నవంబర్ 25 (చైతన్య రథం): జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజుల్లోనే పోలీస్ కానిస్టేబుల్స్‌కి వారాంతపు సెలవు లు ప్రతివారం ఇస్తామని పెద్దఎత్తున ప్రక టన చేసి మూడున్నర సంవత్సరాలైనా ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడకూడా పోలీస్ కానిస్టేబుల్స్‌కు వారాం తపు సెలవులు ఇచ్చిన దాఖలాలు లేవని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్ర వారం పూతలపట్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల సంక్షే మం మాటలకే పరిమితం అయిందన్నారు. సంస్మరణ దినోత్సవం రోజు హామీలు గుప్పిస్తారే తప్ప ఆ తర్వాత మర్చిపోతారన్నారు. ఉద్యోగాల ప్రకటన ప్రకటనలు గానే మిగిలిపోతున్నాయని చెప్పారు. పోలీసు కానిస్టే బుల్స్ వారానికి ఒకసారి వాళ్ళ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపితే మళ్లీ ఆ వారం అంతా విధులు ను చాలా ఉల్లాసంగా! ఉత్సాహంగా మానసిక ఒత్తిడి లేకుండా చేస్తారని భారీగా ఉపన్యాసం దంచిన ముఖ్య మంత్రి, ఆ తర్వాత ఆ ఊసే ఎత్తటం లేదు! పోలీసుల సంక్షేమం కేవలం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజుమాత్రం గుర్తొస్తుంది! ఆతర్వాత పోలీ సుల సంక్షేమం గురించి కనీసం పట్టించుకున్న దాఖ లాలు లేవు!రాష్ట్రంలో వేలాది కానిస్టేబుల్ ఉద్యోగాలు, ఎస్సై ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి కానీ సంస్మరణ దినోత్సవం రోజు మాత్రం ప్రకటిస్తాం! భర్తీ చేస్తాం! నోటిఫికేషన్ విడుదల చేస్తామని భారీ డైలాగ్స్ కొట్ట డం తప్పించి ఇప్పటివరకు ఒక్క పోలీసు ఉద్యోగాన్ని కూడా భర్తీ చేసిన దాఖలాలు లేవు. ముఖ్యంగా పోలీ సులకు ప్రతి సంవత్సరం జూలైలో ఇవ్వాల్సిన అడిషన ల్ సరెండర్ లీవులు ఇప్పటివరకు నవంబర్ వచ్చిన ప్పటికీ కూడా ఇవ్వకపోవడం ఈయనకి పోలీసుల సంక్షేమంపై ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం అవుతోం ది. పోలీసులకు ఇవ్వాల్సిన ట్రావెలింగ్ అలవెన్స్ కొన్నినెలలుగా బకాయిఉన్నాయి. పోలీసులు జీపీఎఫ్ డబ్బులు కూడా ఇతర పథకాల కోసం మళ్లించి పోలీ సులసంక్షేమానికి తీరని అన్యాయంచేశారు. పోలీసు కుటుంబాల్లో ఒక శుభకార్యం లేకుంటే ఒక బిడ్డను చదివించుకోవాలంటే ఈ జీపీఎఫ్ అనేది వాళ్ళ సొంత డబ్బులు,దాచుకున్న డబ్బులు, ఆడబ్బులు కూడా పక్క దారి పట్టించారంటే ఈయనకి పోలీసుల సంక్షేమం పై ఎంత ప్రేమఉందో అర్థంఅవుతుంది!. ముఖ్యంగా వీఐపీల బందోబస్తు సమయంలో పోలీస్ కానిస్టేబుల్స్ కి కనీస సౌకర్యాలు ఉండవు. ఎండనక, వాననక నిల బడుకుని డ్యూటీలు చేస్తుంటారు. మహిళా కానిస్టేబు ల్స్ పరిస్థితి వర్ణనాతీతం. అయినప్పటికీ పోలీస్ కాని స్టేబుల్స్ విధులు నిర్వహిస్తుంటారు. అటువంటి వారికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని మాట తప్పనుమడమ తిప్పను అని మాటల్లో తప్పించి చేత ల్లో ఏమిచేయక పోవడం విడ్డూరం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ పోలీసుల సంస్మరణ దినోత్సవం రోజున మాత్రం పెద్ద పెద్ద డైలాగులు కొట్టడం మానేసి పోలీస్ కానిస్టేబుల్స్ కు వారాంతపు సెలవుల్ని కచ్చితంగా అమలు చేయా లని. అడిషనల్ సరెండర్స్ లీవ్స్‌ని మంజూరు చేయా లని.టిఏ బిల్స్‌ని మంజూరు చేయాలని. ఖాళీగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్సై ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలుగుదేశంపార్టీ తరపున విన్న విస్తున్నామని సప్తగిరి ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి గంగాధర్ నెల్లూరు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గుండయ్య, మాజీ సర్పంచ్ కుప్పయ్య, మారకాల కుప్పం సుధాకర్, పూజారి నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.



# టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఇదేం ఖర్మ

## మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

గుడివాడ, నవంబర్ 25, (చైతన్యరథం): ఎన్టీ రామారావు ప్రాతినిధ్యం వహించిన గుడివాడలో అందరూ బాగుండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన హయాంలో 8,912 మందికి టిడ్కో ఫ్లాట్లు కేటాయించారు. 2018లో ఇళ్ల నిర్మాణం చాలా వరకు పూర్తి చేసి 8,912 మందికి ఫ్లాట్లు కేటాయించారు. మూడున్న రేళ్ళుగా వైసిపి ప్రభుత్వం వాటికి రంగులు మార్చిం దే తప్ప ఏమీ చేయలేదు. కళకళలాడాల్సిన లేఅవుట్ లు స్మశాన వాటికల్లా మారాయి. లబ్ధిదారులకు అప్పగించి ఉన్నట్లయితే వాటికి కళ వచ్చేది. లబ్ధి దారులు ఇబ్బందులు పడేవారు కాదు. డిసెంబర్ 21న గుడివాడ రానున్న సీఎంను లబ్ధిదారులతో కలిసి ఈ విషయంగా అడ్డుకుంటాం. మాట్లాడితే బొచ్చు పీకుతారా? అనే కొడాలి నాని, లబ్ధిదారుల కు ఫ్లాట్లు ఇవ్వకుండా ఇప్పటి వరకు ఏం చేశాడు? అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు.

# వైసీపీ నాయకులదంతా బూటకం, నాటకం

## టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, జరీనా సుల్తానా



చిలకలూరిపేట, నవంబర్ 25 (చైతన్యరథం) : వైసీపీ నాయకులదంతా బూటకం, నాటకం అని టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జరీనా సుల్తానా పేర్కొన్నారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ప్రస్తుత ఆరోగ్య శాఖ మంత్రి చేసిన అవినీతి అడ్డగోలు దందాల గురించి వివరించారు.

చిన్నపిల్లవాడి దెగ్గర నుంచి పెద్దవారి వరకు వైసీపీ బాధితులేనన్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కూడా నోటీసుల రూపంలో మందలిస్తున్నా సిగ్గులేదని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలోని వైసీపీ నాయ కులు పిచ్చిపట్టిన గ్రామ సింహాల్లాగ వ్యవహరిస్తు న్నారన్నారు. వైసీపీ నాయకులు ప్రజలకు ఇబ్బందులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతారన్నారు. మహిళల పట్ల దాడులు చేసే నీచ సంస్కృతి వైసీపీ నాయకు లదన్నారు. మైనార్టీ సోదరులు వాస్తవాలు తెలుసు కోవాలన్నారు.

వైసీపీ నాయకుల్లో కొంతమంది కుహన సంస్కా రులు ఉన్నారన్నారు. తెలిసి తెలియని మిడి మిడి జ్ఞానంతో వ్యవహరిస్తుంటారని తెలిపారు. తెలుగు దేశంపార్టీ నాయకులు అడిగిన ప్రశ్నలకు వైసీపీ నాయకులు సమాధానం చెప్పలేక ఏదేదో మాట్లాడుతు న్నారన్నారు. వారు మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటాయన్నారు. ఈ కార్య క్రమంలో చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమత్ ఖాన్, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీబాషా, ముల్లా, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో ఇదేం ఖర్మ అంటున్న గిరిజనులు

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. దారునాయక్



పల్నాడు, నవంబర్ 25 (చైతన్య రథం): వైసీపీ పాలనలో గిరిజనులు ఇదేం ఖర్మరా బాబు అంటున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.దారునాయక్ తెలిపారు. పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి ఎం.దారునాయక్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా దారునాయక్ మాటాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి న తర్వాత ఎస్టీలకు సంబంధించి 12సంక్షేమ పథకా లను రద్దు చేయటంతో ఇదేం కర్మ అని గిరిజనులు బాధపడుతున్నారని అన్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చాక కులాల, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, అంతే కాకుండా గతనెల 19వ తేదీన జీవోనెం.52ను తీసు కొచ్చి ఇతర కులాలను ఎస్టీల్లో చేరుస్తున్నా రంటూ జీవో తీసుకురావటం జరిగిందని, ఏక సభ్య కమిషన్ స్యామ్యూల్ ఆనంద్ వేయటం దారుణమని, ఆ జీవోను రద్దు చేయాలన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో గిరిజనులకు అనేక హామీలను ఇచ్చి, ఇప్పుడు అధికా రంలోకి రాగానే గిరిజనులను చిన్నచూపు చూస్తున్నార న్నారని, బెస్ట్ ఎవైలబుల్ స్కీం వలన 42వేల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని, విదేశీ విద్య, ల్యాండ్ పర్చేస్ స్కీంలను సంక్షేమ పథకాలు రద్దు చేయటం, ఎస్టీ లకు ఉచిత కరెంట్ అని చెప్పి ఇప్పుడు కరెంట్ బిల్లులతో గిరిజనులను బాదేస్తున్నాడని, దాంతో గిరిజ నులు అంతా రోడ్డున పడ్డారని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా కి చెందిన గిరిజనుడైన వెంకటేశ్వర్లని అక్కడ ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సర్పంచ్ ఇద్దరు కలిసి హత్యచేశారని, ఇది ప్రభుత్వానికి కని పించటం లేదా అని అన్నారు. గిరిజనులకు NSTF DC కార్పొరేషన్ ద్వారా కేంద్రం నుంచి వచ్చే నిధు లను కూడా ఈప్రభుత్వం దారి మళ్ళిస్తుందని,అవినీతి అంటే ITDAలో పైస్థాయి అధికారి నుంచి క్రిందిస్థాయి అధికారి వరకు గిరిజనులను పట్టించుకోకుండా వారి కి రావాల్సిన నిధులను దోచుకుంటున్నారని, ఈ ప్రభు త్వం గిరిజనులను ఇలాగే చిన్న చూపు చూస్తూ ఉంటె రాబోయే ఎన్నికల్లో గిరిజనులు తమ ఓట్ల ద్వారా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు కోటానాయక్, ఎస్టీ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్‌బాబు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం ఏదై తే భూ సమగ్ర సర్వే అనే పేరుతో ఏదైతే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో సర్వే చేయాలనుకోవటం చాలాఅమా నుషం అని, ప్రస్తుతం రైతులందరూ ఏ సమస్యలు లేకుండా ఉంటున్నారని, ఇప్పుడు ఈ భూసర్వేతో రైతు లు అనేక సమాసాలను ఎదుర్కొంటుందన్నారు. ప్రభు త్వం భూ సర్వే పేరుతో రైతులకు హక్కులు కల్పించేది ఏంటని, తమ తండ్రి, వారసత్వం ద్వారా తమకు హక్కులు గతబ్రిటిష్ ప్రభుత్వంలోనే వచ్చాయని అన్నా రు. దాదాపు భూ సర్వే పేరుతో ప్రభుత్వం 12 వేల కోట్లు రెవెన్యూ డిపార్ట్ మెంట్‌కు వెచ్చిస్తున్నారని, వైసిపి నాయకులు ప్రభుత్వ భూములను తప్పుడు సర్వే నెంబర్లతో దోచుకుంటున్నారని, అమరావతికి భూము లు ఇచ్చిన రైతులు బాధ పడుతున్నారని, రైతుల ఉసురు ఈ వైసిపి నాయకులకు తగల కుండాపోదన్నారు.



# వైసీపీ హయాంలో హాస్టళ్లు అధోగతిపాలు

## పల్నాడు జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్.అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు

పల్నాడు, నవంబర్ 25 (చైతన్యరథం): వైసీపీ హయాంలో హాస్టళ్లు అధోగతిపాలయ్యాయని పల్నాడు జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్. అధ్యక్షులు కూర పాటి హనుమంతరావు పేర్కొ న్నారు. శుక్రవారం టి.ఎన్.ఎస్.ఎఫ్.సంక్షేమహాస్టల్ పోరుబాట కార్య క్రమంలో భాగంగా పల్నాడుజిల్లా నరసరావుపేట పట్టణంలోని గిరిజనసంక్షేమ గురుకుల డిగ్రీ, ఇం టర్ (Sc ,ST welfare బాలురు) వసతి గృహాన్ని వారుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో హాస్టళు కళకళలాడేవని, నేడు హాస్టళ్లు వెలవెలబోతున్నా యన్నారు.ఈ సందర్భంగా పల్నాడుజిల్లా టి.ఎన్. ఎస్.ఎఫ్.అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు తోపాటు టి.ఎన్.ఎస్.ఎఫ్.నాయకులు పలు హాస్ట ళ్లను సందర్శించడం జరిగింది. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనేకమంది విద్యార్థులు అనేక సమస్యల నువారి దృష్టికి తీసుకెళ్లారు.కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం టిడిపిఅధ్యక్షులు యేనుగంటి భార్గవ్‌సాయి, పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి దైద చిన్నబాబు, ఉపాధ్యక్షులు ముచ్చు వీరయ్య,కార్యదర్శి అబ్దుల్లా,నరసరావుపేట టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు రామయ్య,ముత్యాలు,ఉమేష్, హరికృష్ణ,బంగారుబాబు,శేషు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాకినేని పెదరత్తయ్య




గుంటూరు, నవంబర్ 25 (చైతన్యరథం): జగన్ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాకినేని పెదరత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాకినేని పెదరత్తయ్య గారి అధ్యక్షతన ప్రత్తిపాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు రోజు రోజుకు అధికమయ్యాయని తెలిపారు. అడ్డగోలుగా వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి నేడు రాష్ట్ర ప్రజానీకాన్ని తొక్కిపడేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా వీర య్యచౌదరి, భీమినేని వందనాదేవి, గింజుపల్లి వెంకటేశ్వరరావు, నక్కల అగస్టీన్, జెట్టి రేణుక, గింజు పల్లి శివరాం ప్రసాద్, జంపని హనుమంత రావు, కల్లూరి శ్రీనివాసరావు, మన్నవ పూర్ణచంద్రరావు, నువ్వుల సునీల్ చౌదరి, ఇమ్మడి మల్లికార్జునరావు, విక్రయాల సుబ్బారావు, మకావరపు బాలాజీ, దక్కుమళ్ల భాగ్యారావు, కుర్రి సుబ్బారెడ్డి, పంచుమర్తి శేషు, నాగిశెట్టి నాగరాజు, జాగర్లమూడి రంగారావు, భగత్, తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, అమర్తలూరి బసవబాబు, బనంపూడి నాగేశ్వరరావు, బత్తిని వేణు, షేక్ మస్తాన్ వలి, వీరిశెట్టి జగన్మోహన్ రావు, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల యుద్ధానికి టీడీపీ శ్రేణులు సిద్ధమవ్వాలి

**మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



**నందిగామ, నవంబర్ 25(చైతన్యరథం) :** ఎన్నికల యుద్ధానికి టీడీపీ శ్రేణులు సిద్ధమవ్వాలని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. నందిగామ పట్టణంలోని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ సమన్వయ కమిటీసభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి,బూత్ కన్వీనర్లతో నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాబోయే యుద్ధంలో గెలుపుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. పరిక్షలలో అందరూ సిద్ధంగా ఉండాలి. ఒక్క సెకను కూడా అలసత్వం లేకుండా శ్రమ వంచన లేకుండా కష్టపడదాం. గతంలో మనం ఓటర్ పరిశీలన ఆన్‌లైన్‌లో చేసాము. ఇప్పుడు ప్రత్యేక్షంగా చేయవల్సిన సమయం ఆసన్నమయింది. డిసెంబర్ 3 మరియు 4 తేదీలలో అంతా పనిని పూర్తిచేసి బూత్ లెవెల్ అధికారులకు దరఖాస్తులు సమర్పిద్దాం. టీడిపి ప్రతిఒక్క కార్యక్రమానికి పిలవగానే ఇంటిలో వేడుకలా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసే టీడిపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# మళ్లీ చంద్రబాబు రావాలి, వీర బాదుడికి తెరపడాలి

**- టీడీపీ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్**




**గుంటూరు, నవంబర్ 25, (చైతన్యరథం):** మళ్లీ చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని,అప్పుడే వీరబాదుడుకి తెరపడనుందని టీడీపీ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్ పేర్కొనారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 14వ డివిజన్‌లోని డి.ఎస్.నగర్ నుంచి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇంటింటికి వెళ్లి ప్రజల్ని పలకరించారు. అధిక విద్యుత్ బిల్లుల బాదుడికి త్వరలో తెరపడనుందన్నారు. తొలగించబడ్డ అమ్మఒడి, పెన్షన్ల సమస్యను నసీర్ దృష్టికి తెచ్చారు. వైసీపీ ప్రభుత్వం పెడుతున్న కష్టాలువిన్నారు. వారికున్న కష్టాలన్నీ త్వరలో తొలగిపోతాయని.. రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని నసీర్‌వారికి చెప్పారు.ముఖ్యంగా 14వ డివిజన్‌లోని మురికికాలువల దుస్థితిపైజనాలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికితెచ్చారు. సంబంధిత అధికారులతో నసీర్‌ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన తగిన శానిటేషన్ చేసి బ్లీచింగ్ చల్లాలని సూచించారు. స్థానిక ప్రజలు తిరిగి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేస్తేనే సమస్యలు తీరతాయని వాపోయారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొంపల్లి మాలకొండయ్య, షేక్ వహీద్, కొంపల్లి అర్జున్, సాది నేని శీను, గోళ్ళ ప్రభాకర్,రావిరవి, ఏలూరి నరేంద్ర, గుదే నాగేశ్వరావు, సాదిక్, సయ్యద్ షఫీ, షేక్ కరి ముల్లా, గౌస్, కొనకళ్ళ సత్యం,జమీర్, అన్వర్, అఫ్రోజ్, షేక్ రఫీ, ఆంజనేయప్రసాద్ మాసూమ్, మహిళా నాయకురాలు గుడిపల్లి వాణి, వజ్జాలక్ష్మి మల్లిక వివిధ డివిజన్లో అధ్యక్షులు కార్యవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటన ప్రాంతాల పరిశీలన



**ఏలూరు, నవంబర్ 25, (చైతన్యరథం)** ఈ నెల 30 వ తేదీ నుంచి 2 వ తేదీ వరకు 3 రోజులుపాటు టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ముఖ్య నేతలు శుక్రవారం ఈ ప్రాంతాలను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలపై చర్చించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఈ నెల 30 వ తేదీ నుంచి 2 వ తేదీ వరకు 3 రోజులుపాటు జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపధ్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన కంభంపార్టీ రామ్మోహనరావు, రవియాదవ్‌తో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించు ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు.



# టీడీపీ కార్యకర్త రామాంజనేయులుకు నివాళులు

**కళ్యాణదుర్గం, నవంబర్ 25 (చైతన్యరథం):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణదుర్గం మండలం హులికల్లు గ్రామానికి చెందిన వడ్డే రామాంజనేయులు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం టీడీపీ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు శుక్రవారం హులికల్లు గ్రామంలో వడ్డే రామాంజనేయులు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులును పరామర్శించారు. చంద్రన్న స్ఫూర్తితో ఉన్న ఆర్థిక సాయం అందజేశారు. రామాంజనేయులు తెలుగుదేశంపార్టీ సభ్యత్వం పొంది ఉన్నందున తెలుగుదేశంపార్టీ అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ మాదినేనీ ఉమామహేశ్వరనాయుడు తో పాటు మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ దొడ్డగట్ట నారా యణ, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, సర్పంచ్ చితప్ప, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్తి,కామక్కపల్లి నాగరాజు, దొణ స్వామి, నాగభూషణ, నవీన్, కిష్టప్ప, పాతన్న, ఎస్.శ్రీరాములు,కమ్మ కృష్ణమూర్తి,గొల్ల క్రిష్ణమూర్తి, వడ్డేనారప్ప, భీమలింగ వడ్డే రాము, నరేష్, ఆంజనేయులు, ఆషాది రామంజినేయులు, రామంజి (గోవా) గూబనపల్లి తిమ్మప్ప, ఐటీడిపి మునిసిపాలిటీ కో ఆర్డినేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు, ధరల పెంపుతో వీర బాదుడు

## మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర, నవంబర్ 25 (చైతన్యరథం):** అధికారంలోకి వచ్చింది మొదలు పన్నులు, ధరల పెంపుతో జగన్ వీర బాదుడు బాదుతున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కొల్లిపర మండలం అన్నవరపులంక గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల నియంత్రణ, ముందు చూపు లేమితో రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. జగన్‌రెడ్డి పాలనలో మన రాష్ట్రప్రజల ఆదాయం తీవ్రంగా పడిపోయింది. ఖర్చులు పెరిగిపోయాయి. నిత్యావసర వస్తువుల ధరలు మూడేళ్ల క్రితం కంటే మూడు నాలుగు రెట్లు పెరిగాయి. గతంలో సంతోషంగా పండుగ చేసుకోవాలనే



ఉద్దేశ్యంతో పండుగ కానుకలు అందించగా.. ఇప్పుడు రద్దుచేసి.. ప్రజలు పండుగలు చేసుకోవాలంటే కూడా భయపడే పరిస్థితి కల్పించారు. ఆకలి నిర్మూలనే లక్ష్యంగా రేషన్ వ్యవస్థ ప్రారంభిస్తే.. ఇప్పుడు రేషన్ లోనూ అక్రమాలకు తెరలేపారు. కొల్లిపర మండలం అన్నవరపులంక గ్రామంలో జరిగిన "ఇదేం ఖర్మ" మన రాష్ట్రానికి (బాదుడే-బాదుడు), జన జాగృతి యాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు, దోపిడీపై, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర మండల, అన్నవరపులంక గ్రామ తెలుగుదేశంపార్టీ శ్రేణులు, తెనాలి నియోజకవర్గపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేకహోదా పోయింది... సాయిరెడ్డి ఫోన్‌తోపాటే వెతికిపెట్టండి!

## తాడేపల్లి పోలీసులకు తెలుగుయువత ఫిర్యాదు

**మంగళగిరి(చైతన్యరథం), నవంబర్ 25:** మా ప్రత్యేక హోదా పోయింది, జగన్మోహన్‌రెడ్డి దొంగలించాడని అనుమానంగా ఉంది, విజయ సాయిరెడ్డి ఫోన్‌తో పాటు మా ప్రత్యేక హోదాను కూడా వెతికి పెట్టాలని తాడేపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్లో మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత నాయకుల ఫిర్యాదు చేశారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తాడేపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్లో ఈ వినూత్నమైన ఫిర్యాదును అందజేశారు. తాడేపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును అందజేసిన వారిలో గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ, గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి కందుల నాగార్జున,గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి షేక్ బాజి, గుంటూరు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి దర్శి హరికృష్ణ,మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు మన్నం అశోక్, షేక్ ఖాసీం బాబు,సిగిరిశెట్టి లీలా కృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత ప్రధానకార్యదర్శి కొప్పుల మధుబాబు,తాడేపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుర్ధంటి నాగేశ్వరరావు, తాడేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు రెంటపల్లి రాజేష్, మంగళగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు ఈపూరి జయకృష్ణ, తెలుగు యువత నాయకులు, కాటం అంజిరెడ్డి, వంగ నరేంద్ర, గంట దుర్గాప్రసాద్, నక్క నవీన్‌రాజా,దాసరి సునీల్, జోసెఫ్ కుమార్,ఢీకొల్లు చైతన్య, గుర్ధంటి చిన్ని,బాలు, విలియం, జి.ప్రసాద్, ఎలీష, మహేష్ ఉన్నారు.

# పన్నుల బాదుడుతో ప్రతి ఇంటి నుండి లక్ష దోపిడీ!

## పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామర్లరాజు ◆ మంగళగిరిలో టిడిపి ఆధ్వర్యాన బాదుడే బాదుడు



**మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 25:** మంగళగిరి పట్టణ 12వ వార్డు డాక్టర్ అన్నే సూర్యజీరావు ఇంటి వద్ద నుండి శుక్రవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. వివిధరకాల పనులు విధించి రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుండి లక్ష రూపాయలు జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచుకుంటుందని మంగళగిరి పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు ఆరోపించారు. ఇటువంటి ప్రజావ్యతిరేక పరిపాలనను ప్రజలు తరిమికొట్టాలని కోరారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వందోచుకోవటం దాచుకోవటం తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేదని తెలిపారు. నిత్యవసర ధరలు పెరిగి పేదవాడి జీవనం కష్టతరంగా మారితే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆర్టీసీ,విద్యుత్‌చార్జీలతో పాటు చెత్తపన్ను, ఇంటి పన్ను, తదితర పన్నుల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహ మ్మద్ ఇబ్రహీం, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, నియోజకవర్గ వాణిజ్య విభాగపు అధ్యక్షులు మాజేటి సూర్యవేణు గోపాలకృష్ణ శ్రేష్టి,నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు వాకా మాధవరావు మల్లెల నాగయ్య, 12వ వార్డు అధ్యక్షులు మల్లెల కళ్యాణ్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మల్లెల సుబ్బారావు,నియోజకవర్గ టీఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గోపాల రాఘవ, పట్టణ కమిటీ కార్యనిర్వాణ కార్యదర్శు లు నలగొండ పరమేశ్వరరావు,కొదమల సురేష్, నియోజవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అన్నం నాగబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెలగపాటి విలియం, నియో జకవర్గ తెలుగు మహిళ కార్యదర్శి దామర్ల పద్మజ, పట్టణ తెలుగు మహిళా కమిటీ అధ్య క్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, నియోజకవర్గ అంగన్వాడి కార్య నిర్వహణ కార్యదర్శి దివి లక్ష్మి, నియోజకవర్గ టీఎన్టియుసి కార్యనిర్వాణ కార్యదర్శిలు చింత వెంకటేశ్వరరావు,పఠాన్ రియాజ్ ఖాన్, పట్టణ పట్టణ ఎస్సీ సెల్ కార్యదర్శి వనమా సురేష్, నాలుగో వార్డు ప్రధాన కార్యదర్శి బాపనపల్లి వాసు,15వ వార్డు ప్రధా న కార్యదర్శి మాతంగి రవికిరణ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఊట్ల కనక మల్లి కార్జున రావు, తమ్మిశెట్టి హరికృష్ణ,మాజేటి సత్య నారాయణ,పొన్నగంటి చిన్నారావు,దివి పిచ్చ య్య, మల్లెల రఘురామయ్య, షేక్ అన్వర్, మల్లెల కొండ, సౌభాగ్యం, వి.పద్మావతి, వేము ల కోటేశ్వరమ్మ, కుంచాల రమాదేవి, తిరుమల కొండ మంగా, షేక్ కాసింబి పాల్గొన్నారు.

# వైసీపీ నేతల కనుసన్నల్లోనే కల్తీ డీజిల్ దందా!

## పాపపు సొమ్ములో ఎమ్మెల్యే కాపుకు వాటా ◆ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు




అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 25: వైసీపీ నాయకుల కనుసన్నల్లో కర్ణాటక నుంచి పెద్దఎత్తున అక్రమ, కల్తీ డీజిల్ రాయలసీమలోని ఆర్టీసీ డిపోలకు చేరుతోందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం ఆయన బొమ్మనహాల్ మండల టీడీపీ నాయకులతో కలిసి కర్ణాటక సరిహద్దులో ఉన్న కల్లుదేవనహళ్లి పెట్రోల్ బంకును తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందిని అడిగి వాస్తవాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ... కొంతమంది వైసిపినాయకులు అధికారుల సహకారంతో సరిహద్దులోని పెట్రోలు బంకుల పేరుతో పత్రాలు సృష్టించి ఆర్టీసీ డిపోలకు అక్రమంగా కల్తీ డీజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. రాయదుర్గం ఆర్టీసీ డిపోకి డీజిల్ సరఫరా చేసినట్లు వాటిల్లో ఎక్కడా లేదన్నారు. అంటే వేరేచోటినుండి డీజిల్ తరలించి, రికార్డుల కోసం సదరు బంకు పేరు వాడుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దగ్గర పనిచేసే గుంతకల్లుకు చెందిన ఒక వ్యక్తి ఈ అక్రమదందా నడుపుతున్నట్లు కాలవ ఆరోపించారు. కర్ణాటక నుండి డీజల్ తెచ్చే వాహనానికి కాపలాగా వెళ్లేందుకు సదరు వ్యక్తికి ప్రభుత్వ విప్ ఒక బొలెరో వాహనాన్నికూడా సమకూర్చారన్నారు. కర్ణాటక నుండి తెచ్చే డీజిలులో కొంత పరిమాణంలో బయో డీజిల్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయన్నారు. లీటరు బయోడిజిల్ రూ.70కికొని రూ. 97కు అమ్ముతున్నట్లు తెలుస్తోందన్నారు. మొత్తంమీద ఒక్కో లీటరు డిజిల్ మీద రూ.38మిగులుతున్నట్లు అందులో సింహభాగం ఎమ్మెల్యే 'కాపు'నకు చేరుతున్నట్లు సమాచారం అందుతోందన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యేతో పాటు రాయలసీమలోని పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులకు, ముఖ్యనాయకులకు డిజిల్ దందా కోట్లు కురిపించే అక్రమ ఆదాయ వనరుగా మారిందని విమర్శించారు. మోసం ఇంత పచ్చిగా కళ్లకు కట్టినట్లు జరుగుతుంటే అధికారులు ఎందుకు స్టాక్ రిజిస్టర్లు, బ్యాంకు ఖాతాలను తనిఖీ చేయడం లేదని ప్రశ్నించారు. ఇంత చిన్న పెట్రోల్ బంక్ లో ఎన్ని వేల లీటర్ల డీజిల్ అన్ లోడ్ అయింది, ఇక్కడి నుండి ఎన్ని వేల లీటర్లు ట్యా%శీ%కర్ల ద్వారా వేరే ప్రాంతాలకు సరఫరా అయిందో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. కింది నుండి పై స్థాయి వరకు ఆర్టీసీ, పన్నుల అధికారుతో పాటు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నందువల్లే ఈ అక్రమ దందా అడ్డుఅదుపు లేకుండా సాగుతోందన్నారు.



### కర్ణాటక డీజిల్ కోట్లాదిరూపాయల దోపిడీ!

కల్లుదేవనహళ్లిలో ఉన్నది హెచ్.పి.సి.ఎల్. డీజిల్ బంకు కాగా రాయదుర్గం ఆర్టీసీ డిపోలో ఉన్నది ఐ.ఓ.సి.ఎల్ స్టాక్ పాయింట్ అన్నారు. ఒక కంపెనీకి చెందిన డీజిల్ ను మరో కంపెనీ స్టాక్ పాయింట్ లోకి ఎలా తరలిస్తారని కాలవ సూటిగా ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి కనుసన్నల్లోనే లక్షలాది లీటర్ల డీజిల్ అక్రమంగా ఆంధ్రప్రదేశ్ కి సరఫరా చేసి, కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కాపు రామచంద్రారెడ్డిని విప్ పదవి నుండి తొలగించి, స్వచ్ఛందంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి ముఖ్యమంత్రి జగన్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అక్రమ డీజిల్ రవాణా దందాపై సమగ్ర విచారణ జరిపించి, ప్రతినెలా ప్రభుత్వానికి రూ.30 నుండి 40 కోట్ల మేర పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న దొంగలు ఎవరో తేల్చాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# కార్యకర్తలకు తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది

**కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ ఉమామహేశ్వరనాయుడు**



కళ్యాణదుర్గం, నవంబర్ 25(చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. అధికార వైసీపీపార్టీ నుంచి తెలుగుదేశంపార్టీలో చేరిన వారందరికీ వెన్నుదన్నుగా ఉంటామని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వరనాయుడు భరోసా ఇచ్చారు. కుందిర్పి మండలం జంబుగుంపల గ్రామానికి ఘనం గా బైక్ర్యాలీతో ఉమామహేశ్వరనాయుడుకు స్వాగ తం పలికి గత 30సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో 10సంవత్సరాలుగా వైకాపాలోఉన్న 8 వైకాపా కుటుం బాల వారు నాగేష్, మధు, శ్రీరాములు, మల్లేష్ యాద వ్, వన్నూరుప్ప, నరసింహులు, చాకలి ఎల్లప్ప, వెట్టి నాగప్ప తెలుగుదేశంపార్టీలో చేరిన సందర్భంగా ఆ యన వారికిపార్టీ కండువాలువేసి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు పార్టీ వైకాపా విధానాలు నచ్చక తెలుగుదేశంపార్టీలో నాయ కుల సహకారంతో ఉమా నేతృత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ తమపార్టీలో పనిచేసే వారికి ఖచ్చితంగా ప్రాధాన్యం కల్పిస్తామని ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదు రైనా తాము అండగా ఉంటామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపిస్తుండటంతో తండ్రీకొడుకుల సరికొత్త నాటకం

## తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




మైలవరం (చైతన్యరథం), నవంబర్ 25: రాష్ట్రంలో ఇక వైసిపికి నూకలు చెల్లినట్లేనని తెలిసిపోవడంతో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ఆయన తండ్రి వసంత నాగేశ్వర రావు సరికొత్త నాటకానికి తెరలేపారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దుయ్యబట్టారు.

మైలవరంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ వైసిపి ఇంచార్జి చేసిన అవినీతి కార్యకలాపాలు పత్రికల్లో కథనాలుగా వస్తున్నాయని అన్నారు. నీ బావమరిది, నీ ఇంచార్జి అవినీతి మీద వైసిపి కార్యకర్తలే మాట్లాడుతున్నారు, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మీ బతుకులు బయటపడ్డాయి... రాజకీయాలకు సంబంధం లేని ఆడవారి గురించి నోటికొచ్చినట్లు మాట్లాడటం సభ్యతేనా అని ప్రశ్నించారు. మైలవరంలో వందల కోట్ల రూపాయలు పందికొక్కులాగా దోచేశారు, మీ అవినీతిని గ్రామ గ్రామాన ఎండకట్టి తీరుతామని తెలిపారు.

42 నెలల పరిపాలన ఏలా ఉందో రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యింది. చంద్రబాబు నాయుడు పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఉమ తెలిపారు. మాజీ మంత్రులు, జిల్లా సమన్వయ కర్త పదవులు కూడా ఊడిపోయాయి. ఓటుకు 5 వేలు పంచినా గెలవడం సాధ్యం కాదని వారికి స్పష్టమైంది. దాని ఫలితంగానే నిన్న జిల్లా పార్టీ అధ్యక్షులు, సమన్వయకర్తలు మారిపోయారు. జగన్ రెడ్డి ఎప్పుడూ ఎన్నికలకు వెళ్ళినా... ప్రజలు తరిమి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని దేవినేని ఉమామహేశ్వరావు స్పష్టం చేశారు.

# అధిక కరెంటు బిల్లుల సాకుతో పథకాల తొలగింపు

**వికలాంగుల పెన్షన్లలో భారీ కోతలు ◆ పన్నులతో ప్రజలపై బాదుడే- బాదుడు**

**మూడున్నరేళ్లుగా ఎమ్మెల్యే బొల్లా పీకిందేమీ లేదు ◆ పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి**




వినుకొండ (చైతన్యరథం), నవంబర్ 25: కరెంటు చార్జీలు పెంచి బిల్లు అధికమనే సాకుతో అర్హులైన పేదలను సంక్షేమ పథకాలు నుండి తొలగిస్తున్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. వినుకొండ మండలంలోని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుమళ్ల ఖాసిం అధ్యక్షతన బ్రాహ్మణపల్లి పంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జివి ఆంజనేయులు పేద ప్రజలను కంటతడి పెట్టిస్తున్న జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల్లో అర్హులను కరెంట్ బిల్లు అధికమనే కారణంతో తొలగించడం పేదలను మోసగించడమేనన్నారు. వికలాంగుల పెన్షన్లు తొలగించేందుకు కూడా ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు. భవిష్యత్తులో వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు కూడా తొలగించేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతోంధన్నారు. ఇసుక, మైనింగ్, మద్యం, డ్రగ్స్, భూ దందా అనేక మాఫియాలు సాగిస్తూ వేలకోట్ల ప్రజాధనాన్ని దోచుకుంటున్న జగన్ రెడ్డి ప్రభుత్వం... వికలాంగులు పెన్షన్లు, అర్హులైన పేదలను పథకాల నుండి తొలగించడం దుర్మార్గమ న్నారు. గ్రామపంచాయతీ నిధులు దొంగిలించి రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కుంటుపడేలా చేశారని విమర్శించారు. వినకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాఫియాకు మారుపేరుగా మారి పొలిటికల్ రియల్ ఎస్టేట్ తో భూ దందాలు, ఇసుక, మట్టి మద్యం, గుట్కా మాఫియాలతో వందల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. టిడిపి హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను చేస్తూ అంతా తానే చేశాననంటూ ఎమ్మెల్యే డప్పాలు కొట్టుకోవడం హాస్యాస్పదమన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి వినుకొండ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేని బ్రహ్మనాయుడు నిత్యం అబద్దాలతో చేస్తున్న నిరాధారణమైన ఆరోపణలకు ప్రజలే బుద్ధిచెబుతారని అన్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన టిడిపి హయాంలో వేసిన రోడ్డు తప్ప ఈ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి మచ్చుకైనా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ..మండల పార్టీ అధ్యక్షులు ఆకుమాళ్ళ కాశిం, వజ్రాల కృష్ణ రెడ్డి, మక్కెన కొండలు, మాదినేని ఆంజనేయులు, మద్దుకూరి రామ బ్రహ్మం, ముత్తినేని ఏడుకొండలు, యాదగిరి రామయ్య,యర్రంరెడ్డి అంజి రెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి,సొదాగర్ జానీ బాషా,లగడపాటి శ్రీనివాసరావు, పత్తి పూర్ణ, సోమేపల్లి బ్రహ్మయ్య,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు తుమటి కాశి, గోల్డ్ కరిముళ్ళ, కొర్రపాటి ప్రసాద్, బ్రాహ్మణపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు,గాయం శివ మల్లరెడ్డి, భవనం పేరి రెడ్డి, ఎస్ కె జానీ, పెద్దిటి కోటి లింగం, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన జగన్‌రెడ్డి!

**మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు ధ్వజం**




విజయవాడ(చైతన్యరథం), నవంబర్ 25: దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళితుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని తిరువూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నల్లగట్ల స్వామిదాసు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం నడుస్తోందని, ముఖ్యంగా గత 42నెలలుగా బడుగు బలహీన వర్గాలకి సంక్షేమం కుంటుబడిందని అన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో స్వామిదాసు విలేకరులతో మాట్లాడుతూ...ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన సబ్ ప్లాన్ నిధులు జగన్ రెడ్డి దారి మళ్లించారని ఆరోపించారు. ఎస్సీలకు సంబంధించిన 8548 కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, బీసీలకు చెందిన 84 వేల కోట్లు,ఎస్ టీలకు చెందిన 1054 కోట్లు, మైనార్టీలకు చెందిన 1986 కోట్లు మొత్తం 45,585 కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం జరిగిందన్నారు. సంక్షేమానికి ఖర్చు పెట్టామని జగన్ రెడ్డి ప్రభుత్వం చెబుతుందని, ఎవడబ్బ సొమ్ము అని ఖర్చు పెట్టారు అని ప్రశ్నించారు. మా వర్గాల ప్రజల స్వయం ఉపాధి కోసం ఉపయోగపడవలసిన సొమ్మును దారి మళ్లించే హక్కు ఎవరిచ్చారు అన్నారు. చంద్రబాబు హయాంలో ఇన్నోవా కార్లు సబ్సిడీ ద్వారా దళిత బిడ్డలకి ఇచ్చి వారి స్వయం ఉపాధికి చేయూత నిచ్చారన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత స్వయం ఉపాధి స్కీములు అటక ఎక్కించారన్నారు. సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ వారికి చెందవలసిన నిధులను సొంత ఖజానాకి తరలించాడని విమర్శించారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులపై దమనకాండ కొన సాగుతోందని, 20మంది దళితులను ఊచకోత కోశారని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బెదిరించడం,హత్య చేయించడం జగన్‌రెడ్డిప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ నాయకుల బెదిరింపులకు నిన్న ఆకివీడులో బూరుగు నాగేశ్వరరావు, దుగ్గిరాల కరుణాకర్ అనే ఆక్వా రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇవి జగన్‌రెడ్డి ప్రభుత్వ హత్యలుగా భావించాలన్నారు. సంక్షేమ ముసుగులో రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయింది అన్నారు. దళితవాడలలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగడం లేదన్నారు. ఎస్సి ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలవారు ఏకతాటిపైకి వచ్చి రాబోయే వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని స్వామిదాసు పిలుపునిచ్చారు.



నేతలను మేపలేక
జాకీ పరార్!
JOCKEY
సాఫ్ట్, హార్డువేర్...
ఆఖరికి అండర్ వేర్ కూడా
పీకేసుకుపోతున్నారు.

# ఏపీలో రూ.1100 కోట్ల గోల్ మాల్

# అగ్రిగోల్డ్ మాదిరిగా సంకల్ప సిద్ధి

## ఫేక్ ప్రచారాలతో ఏడాదిలోనే రూ.1100 కోట్ల డిపాజిట్ల సేకరణ

- ప్రజల సొమ్ముతో ఇతర సంస్థల్లో పెట్టుబడులు
- తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలోనూ బాధితులు
- తెర వెనుక వైసీపీ ఎమ్మెల్యేలు కొడాలి నాని, వంశీ

### ఇద్దరు నేతలకే సంకల్పసిద్ధి!

**రూ.1100 కోట్ల డిపాజిట్ల వసూళ్లలో ప్రజాప్రతినిధుల కీలకపాత్ర**

**తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ డిపాజిటర్లు**

**పోలీసులు, వారి బంధువుల్లోనూ బాధితులు**



సంకల్ప సిద్ధి ప్రచార పత్రం

ఈనాడు, అమరావతి: 'కోటీశ్వరుడయ్యే అవకాశం పిలుస్తోంది రా.. ఈ ప్రపంచంలో ధనవంతుడు ఇంకా ధనవంతులు కావడానికి ఎన్నో మార్గాలున్నాయి. కానీ పేదవాడు ధనవంతుడు అవడం కేవలం సంకల్ప్ మార్ట్‌తోనే సాధ్యం' అంటూ ఆకర్షణీయమైన నినాదాలతో పెట్టుబడిదారులను ఆకర్షించారు సంకల్ప్ మార్ట్ నిర్వాహకులు. ఏడాది కాలంలోనే దాదాపు రూ.1,100 కోట్లు వసూలు చేశారు. ఇక బోర్డు తిప్పేద్దామనుకునే క్రమంలో ఫిర్యాదు రావడంతో సంస్థ బండారం బయటపడింది. ఇందులో ... పలోకి ...





# ఈ ఇద్దరు వైసీపీ కేటుగాళ్లు చేసేది ఇదా ?